




# విద్యార్థులకు ఇబ్బందులు సృష్టించవద్దు

**రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

భువనగిరి ,అక్టోబర్ 14 ప్రభాతవార్త: బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాల విద్యార్థుల సంక్షేమానికి, ప్రత్యేక చర్యలు, విద్యాబోధనలో ఇబ్బందులు కలగకుండా చూడాలని


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 15, అక్టోబర్ 2025 16 పేజీలు





2 లో..


# మిల్లర్ సేఫ్.. బిడ్డర్ లాస్

- మిల్లుల్లో 843 కోట్ల ధాన్యం లూటీ
- రైస్ మిల్లుల్లో లేని వడ్లు, బియ్యం
- డిఫాల్ట్ మిల్లర్లతో అధికారులు మిలాఖత్
- అడ్డదారులు తొక్కుతున్న అక్రమార్కులు
- చట్టం ముందు నిలబడని జీవోలు జారీ
- లేని ధాన్యానికి టెండర్లు వేలం
- బలుపశువు అయిన టెండర్ నిర్వాహకులు
- చేతులెత్తేస్తున్న ప్రభుత్వం
- కూపి లాగుతున్న విజిలెన్స్ శాఖ
- డిఫాల్ట్ మిల్లర్లకే కొమ్ముకాస్తున్న అధికార యంత్రాంగం

**భువనగిరి, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా మిల్లుల్లో దాగి ఉన్న ధాన్యం మాఫియా మళ్లీ తెరపైకి వచ్చింది. సివిల్ సప్లై శాఖ కొత్త కమిషనర్ రంగంలోకి దిగడంతో అధికారులు, మిల్లర్లు, మధ్యవర్తుల మధ్య ఉన్న రహస్య బంధాలు ఒక్కొక్కటిగా బట్టబయలవుతున్నాయి. ఒక ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని సుమారుగా 843 కోట్ల రూపాయల విలువైన ధాన్యం గల్లంతు అయిందనే సమాచారం అధికార వర్గాలను కుదిపేస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా 1980 మిల్లుల్లో దిగుమతి చేసుకున్న సుమారుగా 38 లక్షల ఒక వెయ్యి 163 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గత మూడేళ్ల కింద టెండర్ కింద వ్వేలవేయడానికి నిర్ణయించింది. ఈ టెండర్ లో కేంద్రీయ బండారి అనే సంస్థ బిడ్డర్ నుదక్కించుకుంది. క్వింటాలు ధాన్యాన్ని కొన్ని జిల్లాల్లో రూ.1997, మరికొన్ని జిల్లాలో రూ. 2007 చొప్పున వేలంలో దక్కించుకుంది. ముచ్చటగా మూడు సంవత్సరాలు గడిచిపోతున్న వేలం వేసిన ధాన్యాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం ఇచ్చిన చివరి అవకాశం ముగిసి పది నెలలు గడుస్తున్న రాష్ట్రవ్యాప్తంగా 19,12,523 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంట్రాక్టర్ కు ఇవ్వాల్సి ఉంది. అందులో యాదాద్రి జిల్లాలో సుమారుగా 32 314 మెట్రిక్ టన్నులు, నల్గొండ జిల్లాలో 1,12,180 మెట్రిక్ టన్నులు, సూర్యాపేట జిల్లాలో 2,38,411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సింది.




2 లో..


# నిధుల మంజూరుకు.. నిరీక్షణ

- మూడేళ్లుగా విడుదల కాని నిధులు
- తరగతులకు రానివ్వని పాఠశాలల యాజమాన్యాలు
- ఆందోళనలు చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు
- పెండింగ్ బిల్లుల విడుదలకు డిమాండ్

**సమస్య పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి హామీ**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) పేద విద్యార్థుల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వము విద్యారంగంలో వినూత్న మార్పులను తీసుకువస్తూ నూతన సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు గాను ప్రభుత్వ

బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, వృద్ధుల వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి అన్ని జిల్లాల






2 లో..


# నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని రైతులు తీసుకురావాలి

**వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 14 : రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లిలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దోరేపల్లి

## మిల్లర్ సేఫ్... బిడ్డర్ లాస్

**(మొదటి పేజీ తరువాయి..)**

### రైస్ మిల్లుల్లో లేని వడ్లు, బియ్యం..

వాస్తవంగా లేని వడ్లను కాగితాల్లో మాత్రమే చూపించి, ప్రభుత్వానికి చెందిన వందల కోట్ల రూపాయల బియ్యాన్ని బొజ్జల్లో నింపుకున్న కొంతమంది మిల్లర్లు,ఇప్పుడు విచారణా కమిటీల ముందు తలదించుకుంటున్నారు. అయితే చాకచక్యంగా పత్రాలు సర్ది, డేటా తప్పుపేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

### డిఫాల్ట్ మిల్లర్లతో అధికారుల మిలాఖత్..

ఏళ్ల తరబడి రికవరీ లేని మిల్లర్లతో కొంతమంది అధికారులు సాన్నిహిత్యాన్ని కొనసాగించడం పట్ల రాష్ట్ర స్థాయి విజిలెన్స్ శాఖ సీరియస్ అయింది. డిఫాల్ట్ జాబితాలో ఉన్న మిల్లులకు మళ్లీ ధాన్యంకేటాయింపులు జరుగుతుండటంపై అధికారులే ప్రశ్నలు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో కొంతమంది మిల్లర్లు ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకళ మేరకు ధాన్యాన్ని బియ్యంగా మార్చి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సీఎంఆర్ రూపకంగా ఎగుమతి చేస్తుంటే కొంతమంది మిల్లర్లు వక్ర బుద్ధులు ఎంచుకొని కోట్లాది రూపాయల ధాన్యాన్ని మిల్లుల నుంచి మాయం చేస్తున్న సంఘటన సైతం లేకపోలేదు. ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న ప్రభుత్వం వేలం వేసిన ధాన్యాన్ని టెండర్ నిర్వాహకులకు ధాన్యాన్ని ఎత్తకుండా కుంటి సాకులు చూపుతూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సిన ధాన్యం బకాయిలను ఎగుమతులు చేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. 2022 23 రబి పంట కాలంలో మిల్లుల్లో దించుకున్న ధాన్యాన్ని మాయం చేసిన కొంతమంది మిల్లర్లు చట్టం ముందు నిలబడని జీవోలను అడ్డం పెట్టుకొని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,86,181 ల ధాన్యాన్ని దిగుమతి చేస్తే అందులో కేవలం 262 ఆర్వోల ద్వారా సుమారుగా 1,53,867 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు నిజాయితీగా ఎగుమతి చేస్తే సుమారుగా 73 కోట్ల విలువ చేసే మరో 32314 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది రైస్ మిల్లర్లు నేటికీ ఎగుమతి చేయాల్సి ఉంది. అదే నల్లగొండ జిల్లాలో 130 రైస్ మిల్లులకు సుమారుగా 3,04,833 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి దిగుమతి చేస్తే అందులో 339 ఆర్వోలద్వారా సుమారుగా 1,92,653 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతి చేస్తే సుమారుగా 249 కోట్ల విలువ చేసే మరో 1,12,180 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు నేటికీ ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది. అదే సూర్యాపేట జిల్లాలో 69 మిల్లులకు సుమారుగా 2,98,259 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ప్రభుత్వం దిగుమతి చేస్తే అందులో 173 ఆర్వోల ద్వారా కేవలం 59,847 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి ఎగుమతి చేస్తే సుమారుగా 531 కోట్ల విలువ చేసే 2,38,411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి నేటికి ఎగుమతి చేయాల్సి ఉన్నట్లు తెలుస్తుంది .ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారుగా 843 కోట్ల ధాన్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది. ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సిన బకాయి దాన్యం రైస్ మిల్లుల్లో లేకుండా పోవడంతో సంబంధిత అధికారులు సైతం తలలు పట్టుకోవాల్సిన దుస్థితి దాపురించింది.

### బలిపశువు అయినా టెండనిర్వాకులు..

టెండర్లను కేవలం కాగితపైనే నిర్వహించడం, లేని ధాన్యానికి వేలం వేయడం, లాభాల కోసం కొందరు అధికారులు మిల్లర్లకు మద్దతు ఇవ్వడం వంటి అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. లేని ధాన్యానికి టెండర్లు అనే అంశం సివిల్ సప్లై శాఖలో చర్చనీయాంశమైంది. మిల్లులో ధాన్యం లేకుండానే వేలంలో బిడ్డ ర్ తగ్గించుకున్న కేంద్రీయ బండారి అనే సంస్థ క్షేత్రస్థాయిలోకి వెళ్లి వాస్తవ పరిస్థితి తెలుసుకోవడంతో నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. ఇదే విషయంపై ఆ సంస్థ ప్రభుత్వానికి విన్నపించుకున్న నేటికీ సమస్యను పరిష్కరించకపోవడమే కాకుండా వేలంలో దాన్యాన్ని బిడ్డర్ ద్వారా దక్కించుకున్న సంస్థనే సకాలంలో బిల్లుల నుంచి ధాన్యాన్ని ఎగమతి చేయలేదంటూ ఎదురు ప్రశ్నిస్తూ ఇఎండి రూపకంగా చెల్లించిన సుమారుగా 350 కోట్ల రూపాయలను జప్తు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### చేతులెత్తేసిన ప్రభుత్వం..

అక్రమాల పరంపర కొనసాగుతున్నా, ప్రభుత్వ యంత్రాంగం మాత్రం చేతులు ఎత్తేసినట్లు కనిపిస్తోంది. చట్టం ముందు నిలబడలేని జీవోలను జారీ చేస్తూ, నిజాయితీగా పనిచేసే మిల్లర్లను పక్కకు నెడుతూ వ్యవస్థ ముందుకు సాగుతోంది.సివిల్ సప్లై కమిషనర్ దూకుడు..కొత్త కమిషనర్ నియామకంతో వ్యవస్థలో కదలికలు మొదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మిల్లుల తనిఖీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. యాదాద్రిభువనగిరి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో అక్రమాలపై దర్యాప్తు మొదలైంది. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ గా విధుల్లో చేరిన ఐపీఎస్ స్టీఫెన్ రవీంద్ర తొలత యాదాద్రి భువనగిరి జిల్లాలోని తనిఖీలు ప్రారంభించారు

### కూపి లాగుతున్న విజిలెన్స్ శాఖ..

విజిలెన్స్ అధికారులు ఇప్పటికే పలు మిల్లులలో తనిఖీలు జరిపి, లేని వడ్లను రికార్డుల్లో చూపించిన ఆధారాలను సేకరించారు. కొందరు మిల్లర్లపై కేసులు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

### నిజాయితీ మిల్లర్ల తప్పని వేదనలు..

మేము ప్రభుత్వానికి నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ధాన్యాన్ని ఎగుమతి చేశాం ఇతర గోదాములో నిలువ చేసిన ధాన్యాన్ని తమ కేటాయించమని సంబంధిత అధికారులు మొరపెట్టుకున్న కనికరం చూపడం లేదని పేర్లు వెల్లడించడానికి నిరాకరించిన పలువురు మిల్లర్లు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు . కానీ అక్రమార్కులు ధాన్యం మింగి సీఎంఆర్ ఇవ్వకుండా డిఫాల్టర్ల జాబితాలో చేరిన అక్రమార్కుల మిల్లర్లకే ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తుంగలో తొక్కుతూ దర్జాగా తిరిగి ధాన్యం కేటాయింపులు జరుగుతుండడంతో పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఒక మాటలో చెప్పాలంటే, ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడుతున్నా, కొందరి కలసి మెలిసి తిన్న ధాన్యం ఇంకా తిరిగి ప్రభుత్వ గోదాముల్లోకి చేరే దిశ కనిపించడం లేదు. సివిల్ సప్లై కమిషనర్ దూకుడుతో ఇప్పుడు మిల్లుల మాఫియాకు చెక్ పడుతుందా లేదా? అన్నది చూడాలి.

## నిధుల మంజూరుకు నిరీక్షణ

**(మొదటి పేజీ తరువాయి..)**

పాఠశాలలకు పక్కాభవనాల నిర్మాణంతోపాటు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు ప్రారంభించి రెసిడెన్షియల్ విద్యను అందిస్తున్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేద పిల్లలకు కార్పొరేట్ విద్యా అందించాలనే ఉద్దేశంతో బెస్ట్ అవైలబుల్ స్కీం 202223 విద్యా సంవత్సరంలో ప్రభుత్వము ప్రవేశపెట్టింది. గత మూడు సంవత్సరాలుగా ఈ పథకం కొనసాగిస్తున్నారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులను లాటరీ విధానంలో ఎంపిక చేసి ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశం కల్పించారు. అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది. బెస్ట్ అవైలబుల్ పథకం నియమనిబంధనల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వమే నిధులు చెల్లించాలి. అయితే గత మూడు సంవత్సరాలుగా బిల్లులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలలకు రానివ్వని పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలు కూడా చేపట్టారు. విద్యాశాఖ, కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఆందోళనలు చేపట్టి వినతి పత్రాలు అందజేశారు. పాఠశాలలకు ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను రానివ్వడం లేదని బిల్లులు వెంటనే చెల్లించాలని విద్యార్థులు, తల్లిదండ్రు లు డిమాండ్ చేశారు. మంత్రులు, శాసనసభ్యులకు కూడా వినతి పత్రాలు అందజేశారు. ఎంపిక చేసిన విద్యార్థులను మాత్రమే ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రైవేటు విద్యాసంస్థల్లో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు రెసిడెన్షియల్ విద్య, ఒకటవ తరగతి విద్యార్థులకు డేస్ కాలర్ విద్య అందిస్తున్నారు. పథకం కింద ఎంపికైన పాఠశాలలకు నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థి సంఘాల నాయకులు కూడా విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో ఈ పథకం కింద ఆరు ప్రైవేటు పాఠశాలలను ఎంపిక చేశారు. సదరు పాఠశాలల్లో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 1300 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.42 వేలు, నాన్ రెసిడెన్షియల్ విద్యార్థికి రూ.28 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే పైకానికి పాఠశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థికి ఏటా టెక్స్ట్ బుక్స్, నోటు పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, రెండు జతల షూ ఇవ్వడంతో పాటు ఐదవ తరగతి నుంచి హాస్టల్ వసతి కల్పించి భోజన సదుపాయం కల్పిస్తారు. గత మూడు విద్యా సంవత్సరంలో సూర్యాపేట జిల్లాలోని ఆరు పాఠశాలల యాజమాన్యాలకు రూ. 8.90 కోట్లకు పైగా బిల్లు పెండింగ్లో ఉన్నట్లు యాజమాన్యాలు పేర్కొన్నాయి. ఈ నేపద్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను తరగతులకు అనుమతించకపోవడంతో ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఈ పథకం కింద 3000 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. నల్లగొండ జిల్లాలో 15 పాఠశాలలు ఈ పథకం కింద ఎంపిక చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 1300 మంది, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 350 మంది విద్యార్థులు చదువుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ఇదే స్థాయిలో విద్యార్థులు చదువుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు మాసాలైనా ఇంతవరకు ఈ పథకం కింద ప్రభుత్వము నిధులు మంజూరు చేయకపోవడాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో ఎస్సీ సంక్షేమ శాఖ పరిధిలో రూ. 8 కోట్లు, ఎస్టి సంక్షేమ శాఖ పరిధిలో రూ. 3 కోట్లు నిధులు మంజూరు కావలసి ఉంది. ఆందోళన కార్యక్రమాలు చేపట్టగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమస్య ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ పేద విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు వెంటనే బకాయి పడ్డ బెస్ట్ అవైలబుల్ పథకం నిధులు విడుదల చేయాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రైవేట్ యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి.

### సమస్య పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి హామీ

కలెక్టర్లు, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ సంక్షేమ, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వము విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల యాజమాన్యాల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. యాజమాన్యాలు సైతం సామాజిక బాధ్యతగా పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని కోరారు. జిల్లాల కలెక్టర్లు బెస్ట్ అవైలబుల్ పాఠశాలలను నిరంతరము పర్యవేక్షించాలని విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం ఇతర మౌలిక వసతులను పరిశీలించాలన్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉండాలని ఈ మేరకు యాజమాన్యాలతో చర్చించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు సృష్టించవద్దు

**(మొదటి పేజీ తరువాయి..)**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుబట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యకు సంబంధించి మంగళవారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉన్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎలాంటి కారణాలతో... ఆయా విద్యార్థులకు విద్యా బోధనలో ఆటంకాలు కలిగించవద్దని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, బెస్ట్ అవైలబుల్ స్కూల్ యాజమాన్యాలతో సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన మౌలిక వసతులతో కూడిన విద్యా బోధనను అందించాలన్నారు.బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు.బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షి ంచాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సాహితి, తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని రైతులు తీసుకురావాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో దాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్లు కప్పి ఉంచాలని తెలిపారు. తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

## నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని మనవి

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 14** నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని మనవి నల్గొండ జిల్లా రాజకీయాల్లో కొత్తఉత్సాహం,కొత్తఆశ. నకిరేకల్ నియోజకవర్గ ముద్దుబిడ్డ ఉమ్మడి నల్గొండ జిల్లాఎన్ డిసి ఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, జనరల్ కేటగిరీలో నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి నామినేషన్ దాఖలు చేసారు.జిల్లా మొత్తంలో ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి వస్తున్న స్వరాలు ఒక్కటే మా అభిమాన నాయకుడు బోళ్ల వెంకట్ రెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా స్పష్టమైన దృఢ సంకల్పం తో ముందుకెళ్తున్న బోళ్ల వెంకట్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వస్తుందని భావిస్తున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు.నల్గొండలో కాంగ్రెస్ పార్టీని మరోస్థాయికి తీసుకెళ్లాలన్న ఆయన తపనకు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వేముల



వీరేశం,బత్తుల లక్ష్మారెడ్డి, నేనావత్ బాలు నాయక్, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామేల్, శాసన మండలి సభ్యుడు డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్, సహ కారంతో వెంకట్ రెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి వరించడం తథ్యం. ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కుటుంబం ఒక్కటై యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐమహిళా కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో చెబుతుంది. బోళ్ల వెంకట్ రెడ్డిఏ మా ధైర్యం, మా ఆశ,ఆయనకు నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని నల్గొండ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల మనవి.

## నేరాలు-దారుణాలు

## ఇద్దరు దొంగలు అరెస్టు

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 14**

కేతేపల్లి మండలం చీకటి గూడెం ఉప్పలపాడు గ్రామ శివారులలో రోడ్డు వెంట రైతులు ఆరబోసిన ధాన్యాన్ని గట్టిగల్లు గ్రామానికి చెందిన ఇద్దరు నేరస్తులు అనగా బచ్చలకూర మహేష్ తండ్రి వెంకన్న 28 సంవత్స రములు



కులం మాదిగ వృత్తి ఆటో డ్రైవర్, గుర్రాల రమేష్ తండ్రి పకీర్ వయసు 29 సంవత్సరములు కులం మాదిగ వృత్తి పెయింటింగ్ వర్కర్ అను ఇద్దరూ గత కొంతకాలంగా దొంగతనం చేస్తుండగా అట్టి ఇద్దరి నీ, ఈరోజు ఉదయం కేతేపల్లి ఎస్సై సతీష్ చీకటి గూడెం గ్రామ శివారులో పట్టుబడి చేసి వారిని రిమాండ్ కి తరలించనైనది.

## రైతులను అభివృద్ధి పథంలో నడిపించడంలో ముందంజ

### తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ కృపా శంకర్

**కట్టంగూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త,** రైతులను అభివృద్ధిపథంలో నడిపించడంలో కట్టంగూరు ఎప్పిఒ ముందంజలో ఉందని, రైతులకు, ప్రతి వ్యవసాయ కార్యక్రమానికి పురుగు మందులు, డ్రోన్ స్ప్రేలు, ఎరువుల వినియోగం వంటి అన్ని అంశాల్లో ఇఫ్కో ఎల్లప్పుడూ రైతులతో కలిసి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ శ్రీ కృపాశంకర్ పేర్కొన్నారు. మంగళవారం కట్టంగూరు మండలంలోని గంగాదేవిగూడెం శివారులో కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ లో మంగళవారం ఇఫ్కో షాపుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ కృపాశంకర్ , నల్గొండ జిల్లా మేనేజర్ వెంకటేష్, నాబార్డ్ సూర్యాపేట, భువనగిరి జిల్లా మేనేజర్ రవీంద్ర నాయక్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా కృపాశంకర్, వెంకటేష్ లు మాట్లాడుతూ నానో యూరియా ఉపయోగం ద్వారా రైతులు



మంచి లాభాలు పొందవచ్చని తెలిపారు. కట్టంగూర్ ఎఫ్ .పిఒ వాడుకలోకి తెచ్చిన డ్రమ్ స్ప్రేయర్స్, హోండా స్ప్రేయర్స్, కాటన్ స్ప్రేయర్స్ రైతులకుఎంతోఉపయోగకరంగా ఉన్నాయని వారు ప్రశంసించారు. ప్రాణధార చైర్మన్ పుండరీకాక్షుడు మాట్లాడుతూ ఆరుతడి పంటలలో రైతుల ఆదాయం పెంచుకోవచ్చన్నారు. పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్య క్రమంలో ఎప్పిఒ అడ్వైజర్ నంద్యాల నరసింహారెడ్డి ఐఆర్డీఎస్ చైర్మన్ రమేష్ , కట్టంగూర్ ఎప్పిఒ చైర్మన్ చెవుగోని సైదమ్మ,డైరెక్టర్లు అనంతరెడ్డి, ధర్మారెడ్డి, వెంకన్న, సీఈఓ రమేష్, ప్రాణధార పుండరీకాక్షుడు,సురేష్, కోణం ఫౌండేషన్ అంజయ్య, పరశురాం రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

**వేములపల్లి అక్టోబర్ 14ప్రభాతవార్త**



వేములపల్లి మండలంలో స్కూల్ బస్సును లారీ ఢీ కొట్టింది. వివరాలు లోకి వెళ్తే వేములపల్లి మండలం శెట్టిపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఆదిత్య పాఠశాల స్కూల్ బస్ మంగళవారం విద్యార్థులలో తీసుకొచ్చేందుకు వెళుతుండగా లారీ ఢీ కొట్టింది. ఆ సమయంలో లారీ ఢీకొనగా బస్సు డ్రైవర్ ఇరుక్కోగా స్థానికులు ప్రయత్నం చేసి బయటకు తీశారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వేములపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పోషక ఆహారాలపై గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు అవగాహన

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 14**




పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా నార్కెట్పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామ పంచాయతీ పరిధిలో పోషణ్ మా కార్యక్రమ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనం తీసుకునే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా ఆకుకూరలు, పాలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గుడ్లు, ఉండేలా చూసుకోవడం వలన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్ లు, విటమిన్లు, ఖనిజా లావణలు అందుతాయి. కావున గర్భిణీ స్త్రీలు,పిల్లలు, తీసుకునే ఆహారం లో ఇవి ఉండేలా చూసుకోవాలి. అని తెలియజేయడం జరిగింది. ద్వి ఈవెంట్ లో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణ వెల్లెంల హై స్కూల్ లో బేటీ బచావో, బేటీ పడవో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లలకి మొబైల్స్ కి, సోషల్ మీడియా కి దూరంగా ఉండాలి, డ్రగ్స్ మీద అవగహన కార్యక్రమం, చైల్డ్ మ్యారేజ్, ఇల్లీగల్ అడాప్షన్, ఎడ్యుకేషన్ ఇంపార్టెన్స్, ఫ్యూచర్ గోల్స్ ఎలా సాధించాలి వంటి అనేక విషయాలు పిల్లలకి తెలియజేయడం జరిగింది. హై స్కూల్ పిల్లలకి చైల్డ్ మ్యారేజ్ వలన కలిగే అనార్థాలు, సమతుల ఆహారం యొక్క ప్రాముఖ్యత గురించి పిల్లలకి వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను శ్రీలక్ష్మి అక్షిత, హరిబాబు, అక్షిత లకు ప్రైజ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ప్రాజెక్ట్ సీడీపీఓ ఆగ అస్ర అంజుమ్, సూపర్వైజర్ సరిత, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,మాస్క్ శ్రీదేవి, ప్రదం నాగో అరుణ, హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ మోనిక, శంకరమ్మ, సుకన్య, రేణుక, గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.పోషణ మాసం ప్రతిజ్ఞ చేయడం జరిగినది.

## పోలీసుల ఆధ్వర్యంలో నాకాబంది

**తిరుమలగిరి అక్టోబర్ 14 ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించడం లక్ష్యంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆధార్ జిల్లాల చెక్పోస్టుల వద్ద పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు అవతల జిల్లాల నుండి జిల్లాలోకి వచ్చిపోయే అన్ని మార్గాలను సరిహద్దులను అష్టదిగ్గంధనం చేసి వాహనాలను తనిఖీ చేసి పోలీసు నాఖాభంది నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాఖాభంది ద్వారా అక్రమ రవాణా అనుమాన్యతుల కదలికలు రౌడీ సీటర్స్, గంజాయి రవాణా చేసే వారి కదలికలు అంతర్రాష్ట్ర దొంగల ముఠా కదలికలు గుర్తించి దొంగల ముఠా నివారించడం నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పంటనష్టం జరగకుండా తక్షణ చర్యలు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :** పొలాల్లోకి చెరువు నీరు చేరి పంటలకు నష్టం కలగకుండా తక్షణమే కాలువ తవ్వాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. పిల్లాయిపల్లి కాలువ ద్వారా వచ్చే నీటితో మండలంలోని చిన్నకాపర్తి గ్రామ శివారులోని కోమటికుంట చెరువు నిండిపోయి గత నాలుగు రోజులుగా అలుగు పోస్తున్నది. దీని వల్ల పత్తి, వరిచేలల్లోకి నీరు చేరి పంటలు నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే మార్గమధ్యంలో చెరువులో అలుగు పారుతున్న నీరు చేలల్లోకి వెళ్తున్న దృశ్యాన్ని గమనించి, ప్రారంభోత్సవం ముగిశాక, ఆయన స్వయంగా కోమటికుంట చెరువుకు వెళ్లి అలుగును పరిశీలించారు. చెరువులోకి దిగిన ఎమ్మెల్యే నీటి ప్రవాహాన్ని పరిశీలించి, రైతులు, స్థానిక నాయకులతో కలిసి పరిస్థితిని చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశంపై ఎమ్మెల్యే సరదాగా అలుగు నీటిని చల్లుతూ సందడిగా గడిపారు. అనంతరం మాట్లాడుతూ రైతుల పంటలకు నష్టం కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎమ్మెల్యే వీరేశం సూచించారు. పిల్లాయిపల్లి కాలువ ద్వారా వచ్చే నీరు పెద్దకాపర్తి చెరువులోకి చేరడంతో పాటు చిన్నకాపర్తిలోని కోమటికుంట చెరువు కూడా అలుగు పోస్తోందని వివరించారు. పంట నష్టాన్ని నివారించేందుకు తాను జేసీబీ పంపిస్తానని నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి కోమటికుంట సమీపంలో కాలువ తవ్వి నీరు పెద్ద చెరువుతో పాటు దిగువ గ్రామాలకు నీరు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంటలు దిగుబడి దశలో నష్టపోకుండా చూడడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.





# ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరని లోటు

**మోషయ్య మృతికి సంతాపం తెలిపిన మందకృష్ణ మాదిగ**

**నడిగూడెం,అక్టోబర్14,ప్రభాతవార్త:**



ఎంఎస్పి నడిగూడెం మండల అధ్యక్షులు మిట్టగణుపుల మోషయ్య మాదిగ మృతిపట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సంతాపం తెలిపారు.మంగళవారం చాకిరాల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మోషయ్య మృతికి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో సాధించిన ఎస్సీ వర్గీకరణ,సామాజిక పోరాటాలలో మోశయ్య మాదిగ పాత్ర మరువలేనిది అని ఆయన పోరాట పటిమ,త్యాగం ఆదర్శం కావాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ ఆయనను మరువబోదని,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరుస్తూ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి సూర్యాపేట అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి,కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ ,ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ,ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులుకొండపల్లి ఆంజనేయులు,ఎమ్మెస్ పిజిల్లా నాయకులు బచ్చలకూరి వెంకన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు,ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధికార ప్రతినిధి కంభంపాటి సోమయ్య,ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల నాయకులు సోమపంగు అశోక్,ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు,ఎంఎస్పి అనంతగిరి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు,ఎమ్మార్పీఎస్ మోతే మండల అధ్యక్షులు బైరపొగు విజయ్, ఎమ్మెస్పి మోతె మండల అధ్యక్షులు బోర్ర సునీల్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాతకోట్ల నాగేశ్వరరావు, నడిగూడెం పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దున్న వంశీ,ఎమ్మెస్ ఎఫ్ నాయకులు పందిటి నవీన్ కుమార్, కలకొండ సాల్మన్,సైదిబాబు,వీరయ్య, ఫిరోజ్, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నత్త నడక న బ్రిడ్జ్ పనులు

**రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**మునగాల,అక్టోబర్ 14,ప్రభాతవార్త:**

నత్తనడకన బ్రిడ్జ్‌పనులు సాగడంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న సంఘటన మండల పరిధిలోని నేలమర్రి శివారులో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని మాదవరం నుంచి నేలమర్రి వెళ్లే దారిలో బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులకు ఏర్పాటు చేసిన రోడ్డు సక్రమంగా లేక పలు ప్రమాదాలకు గురవుతున్నారు. నిత్యం తిరిగేటటు వంటి ద్విచక్రవాహన దారులు ఆటోలు రాలేని పరిస్థితి నెలకొంది.దీంతో గ్రామానికి రావాలంటే చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పనులు ప్రారంభించి ఆరు



నెలలు గడుస్తున్నప్పటికీ ఏమాత్రం ముందుకు పోవడం లేదన్నారు.బ్రిడ్జ్ నిర్మాణం లో సదర్ కాంట్రాక్టర్లు నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసే బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ముందు ధర్నా

**మునగాల,అక్టోబర్ 14,ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞా స్కూల్ లో చదువుతున్న బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ లో కి అనుమతి ఇవ్వాలని స్కూల్ ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలు ఉచిత విద్యను అందించేందుకు ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ పథకం ఫిజు బకాయిలు రాక పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను పాఠశాలకు అనుమతించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. పేద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పథకంలో పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజుబకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ శాస్త్రవేత్తగా గుర్తింపు

**నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**



నడిగూడెం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ఎం.ఎ.జబ్బార్ కు అరుదైన గుర్తింపు లభించింది. ప్రభావశీల శాస్త్రవేత్తలతో కూడిన ప్రపంచ ఉత్తమ 2 శాతం శాస్త్రవేత్తల జాబితా 2025 లో ఆయనకు చోటు దక్కింది. అమెరికాలోని స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ ఈ జాబితాను విడుదల చేసింది. వరుసగా ఐదో ఏడాది ఆయన ఈ జాబితాలో నిలవడం విశేషం.ఆయన వర్ధమాన కళాశాలలో కృత్రిమ మేధస్సు విభాగాధిపతిగా పనిచేస్తున్నారు. ఆయన పరిశోధనలకు సంబంధించి ఇప్పటివరకు 130 పరిశోధనా పత్రాలు జాతీయ, అంతర్జాతీయ జర్నళ్లలో ప్రచురితమయ్యాయి. ఉత్తమ శాస్త్రవేత్తల జాబితాలో ఆయనకు చోటు దక్కటం పట్ల స్నేహితులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

**నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**

కల్లుగీత కార్మికుల హక్కులు, సమస్యల సాధనకు గాను సూర్యపేట పట్టణంలో ఈ నెల 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు కల్లుగీత కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు తెలిపారు. కల్లుగీత కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రణాళికలు రూపొందించలేదన్నారు. తాటి ఈత చెట్ల పెంపకానికి భూములు ఇవ్వాలన్నారు. తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో పాలకవర్గాలు విఫలమయ్యాయి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. గీత కార్మికులకు 4000 రూపాయలు పింఛన్, ఎక్స్‌గ్రేషియా 10 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా పైకము విడుదల చేయాలన్నారు. రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున కల్లుగీత కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# నాఖాబంది నిర్వహణ

**నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**




జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం నడిగూడెం పోలీసులు నాఖాబంది నిర్వహించారు. మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై అజయ్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వాహనాలను తనిఖీ చేశారు. 3 బస్సులను, 20, ద్విచక్ర వాహనాలను, 10 ఆటోలను, 4 కార్లను తనిఖీ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్సుల ప్రతులను పరిశీలించారు. ఒక ఆటో ,ఒక ద్విచక్ర వాహనం కాగితాలు సక్రమంగా లేకపోవడంతో వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు.

## కోదాడ వార్త



# విద్యార్థుల సేవలు అభినందనీయం

**నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**




నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మండలంలోని ఏకలస్కాన్‌పేట,ఈకే పేట తండా లో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరం మంగళవారం నాలుగో రోజుకు చేరింది.గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.విద్యార్థుల సేవలు అభినందనీయమని అధికారులు,గ్రామస్తులు అన్నారు.ఈ సందర్భంగా గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు.సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టడం ద్వారానే గుర్తింపు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జానీ పాషా,కర్నాటి శ్రీధర్,పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు, ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, భాస్కర్, ఉపేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి భద్రయ్య ఆశయాలు సాధించాలి

**చిలుకూరు ,అక్టోబర్ 14,ప్రభాతవార్త:**



సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ తాళ్లూరి భద్రయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం తాళ్లూరి భద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తాళ్లూరి భద్రయ్య 19వ వర్ధంతి వేడుకలను భద్రయ్య కాలనీలో సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గన్న మాట్లాడుతూ భద్రయ్య సేవలు మరువలేనివని బేతాళు గ్రామంలో ఆయన ప్రజల పక్షాన ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లూరి వెంకటయ్య,బెజవాడ వినోదు, తాళ్లూరి పెదమల్లయ్య, తాళ్లూరి రామారావు, కోరెల్లా ఉపేందర్,మత్తయ్య కృష్ణారెడ్డి,ఎస్. కె సాయిబెల్లి, పిల్లుట్ల కనకయ్య ఎస్.కె మహమ్మద్, టీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి శ్రీను, అక్కినపల్లి జానకి రామ చారి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం ప్రత్యేక కార్డుల పంపిణీ

**చిలుకూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్ అలస కాని జనార్ధన్ మంగళవారం రైతులకు యూరియా పంపిణీ కోసం ప్రత్యేక కార్డులు రైతులకు అందజేశారు. యూరియా పక్కదారి పట్టకుండా ఈ కార్డులు ఉపయోగపడతాయన్నారు. చిలుకూరు గ్రామ రైతులకు 13 14 15 తేదీలలో రామాపురం 16, 17 తేదీలలో రామచంద్ర నగర్ 18వ తేదీ ఆర్లగూడెం 21, 22న దూదియా తండా 23, 24న జానకి నగర్ 27 నా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో లక్ష్మీనారాయణ రైతులు పాల్గొన్నారు.

# బుద్ధవనములో ఘనంగా దమ్మ విజయ వేడుకలు

– బౌద్ధం మతం కాదు...
జీవన విధానాన్ని తెలిపే దమ్మ మార్గం.
– ప్రొఫెసర్ మహేష్ దియోకర్






**నాగార్జునసాగర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** బౌద్ధం ఒక మతం కాదని అది జీవన విధానం తెలిపే ఒక దమ్మ మార్గమని పూణే యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ మహేష్ దియోకర్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ లోని బుద్ధవనములో దమ్మ విజయ వేడుకలను బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ వనములోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించి వందనం సమర్పించిన అనంతరం మహాస్థూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధజ్ఞాన జ్యోతిని వెలిగించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మహేష్ ధియేకారు మాట్లాడుతూ బుద్ధుని దమ్మచక్ర ప్రవర్తన సారాంశాన్ని విస్తరిస్తూ అశోకుడు బౌద్ధాన్ని స్వీకరించిన రోజుని దమ్మ విజయముగా చెప్పబడుతుందన్నారు. ఇదే రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బుద్ధుని బోధనలకు అమితంగా ఆకర్షకులై బౌద్ధాన్ని స్వీకరించారు బౌద్ధ ధమ్మము సమత.మమత సహోదరతత్వం,విరాసిల్లిందన్నారు. ఆనాడు పాలిభాషలో అనేక ధమ్మ శాసనాలను ప్రపంచ నలుమూలల అశోక చక్రవర్తి విస్తరింపజేసి ప్రపంచం అంతట దమ్మ లిపి శాసనాల రూపంలో..బుద్ధ దమ్మ సారాంశాన్ని వ్యాప్తి చేశారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసమానతలను రూపుమాపడానికి మనిషిలో ప్రేమ కరుణలను, సద్ధర్మాన్ని సాధించడానికి, సమానత్వాన్ని కలిగించడం కోసం బుద్ధ దమ్మ మే మార్గమని చాటాడన్నారు. ఇలాంటి మహాత్ములు స్వీకరించిన సర్ధర్మాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉందన్నారు. వీటన్నిటికీ బుద్ధవనం కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. బుద్ధవనంలో బుద్ధుని బోధనలు తెలియజేసేలా ఒక విద్యా కేంద్రం ఏర్పాటు చేయాలని బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య కు సూచించారు. అనంతరం మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ బుద్ధవనం తెలంగాణకు ల్యాండ్ మార్కుగా నిలుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రశాంతతకు, దమ్మానికి, జ్ఞానానికి, ప్రేరణకు మారుపేరుగా బుద్ధవనం నిలుస్తుంది అన్నారు. బుద్ధిష్ట స్టడీస్ లో సర్టిఫికేషన్ విద్యను అందించే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుద్ధుని బోధనలు, బుద్ధుని దమ్మసారం బుద్ధవనం కేంద్రంగా ప్రచారం జరగాలని. రాబోయే 10 నుండి 15 సంవత్సరాలలో బుద్ధవనం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందాలని ఆకాంక్షించారు. బుద్ధవనములో విద్యా కేంద్రానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ రెడ్డి మహిళా కళాశాల కార్యదర్శి ముత్యంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో బుద్ధ వనంలో బౌద్ధఅధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానమని బౌద్ధ దమ్మ ఆవశ్యకతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ బుద్ధ ధమ్మం తెలంగాణలో ఎలా ప్రవేశించింది వివరించారు. బుద్ధవనాన్ని మరింతగా అభివృద్ధి పరిచేందుకు కృషి జరుగుతుందని ఇప్పటికే డిజిటల్ మ్యూజియాన్ని ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, నల్గొండజిల్లా టూరిజం అధికారి శివాజీ, బుద్ధవనం ఆర్ట్స్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు, బౌద్ధ అభిమానులు, బీసీ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పీఎం శ్రీ విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డు పంపిణీ

**నాగార్జునసాగర్ , ప్రభాతవార్త, అక్టోబర్ 14:**



నాగార్జునసాగర్ పెద్దవూర మండలం విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్ట్, ఐడి కార్డు,షూపంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాధికారి తరి రాము విద్యార్థిని విద్యార్థులకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ,శేషు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తోటి ఉపాధ్యాయులు ప్రసాద్ ,సతీష్, నరసింహారావు, వెంకన్న రేణుక, సంధ్య ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పాల్గొనడం జరిగింది.

## డీసీసీ అధ్యక్షుడు పదవినీ ఎస్సీలకి ఇవ్వాలి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**



నల్గొండ డిసిసి అధ్యక్షుడు పదవి టిపిసిసి జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్యకి కేటాయించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కోరారు. మంగళవారం ఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అల్లంపల్లి జానయ్య, నకరేకంటి సైదులు మాదిగ, బూడిద విజయ్, తక్కలపల్లి సైదులు, కొండ భాస్కర్, వీరయ్య, మెండే వెంకన్న, పోలే రవి, ఎడవల్లి రంజిత్, గార్లపాటిగోవర్ధన్, అనుముల అంజి, నరేందర్, సింగారపు నాగేష్, పోలే మధు, శేఖర్, కొండల్, రమేష్, శ్రీరాములు, రామాంజి, వెంకన్న, నాగరాజు, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర సమాజం కృషి చేయాలి

**త్రిపురారం. ప్రభాతవార్త:**



భావి భారత పౌరులుగా ఎదగవలసిన చిన్నారుల బాల్యానికి అవసరమైన బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించి రక్తహీనత పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికికృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ అన్నారు. సమగ్ర శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషక మాసో త్సవంలో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలబాలికలకు పోషకాహారం పట్ల అవగాహన ఆరోగ్యకరమైన జీవన శైలిపై అవగాహన కల్పించారు. మాట్లాడుతూ పిల్లలు చదువులపై దృష్టి పెట్టి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో శారీరక శ్రమ, ఆటలు, యోగా తదితరముల వల్ల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో తెలియజేశారు. అనంతరం అత్యవసర పరిస్థితులలో వ్యక్తుల ప్రాణాలు ఎలా కాపాడాలి అనే అంశంపై సి పి ఆర్ ద్వారా కృత్యాదార ప్రక్రియ ద్వారా వివరించారు. కిశోర బాలికలకు హెచ్.బి టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గోపీశెట్టి మల్లేశ్వరి, వైద్యారోగ్యశాఖ సూపర్వైజర్ కమలమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, వైద్యారోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులున్నారు.

## నూతన సాంకేతికతపై అవగాహన


**త్రిపురారం. ప్రభాతవార్త:**



అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని వ్యవసాయంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు క్షేత్రస్థాయి ప్రదర్శనల ద్వారా రైతులకు అవసరమైన సలహాలు అందించాలని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే.చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలెం వ్యవసాయ కళాశాలకు చెందిన వ్యవసాయ విద్యార్థులు వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ, వ్యవసాయానుబంధ రంగాల పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పంటలకు సోకే తెగుళ్ళ నివారణ, అధిక దిగుబడులు, సమీకృత వ్యవసాయం తదితర పలు అంశాలపై గత నాలుగు నెలలుగా క్షేత్రస్థాయిలో రైతులు, శాస్త్రవేత్తలతో కలిసి గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న పలు అంశాలను ప్రదర్శన లో వివరించిన్నట్లు తెలిపారు. అనంతరం కంప సాగర్ వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్. లింగయ్య మాట్లాడుతూ వ్యవసాయ అనుభవ పూర్వక శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న పాలు అంశాలను క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా ఏ డి ఏ సరిత, శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీధర్, ప్రశాంత్, రాములమ్మ, హిమబిందు, ఏవో పార్వతి చౌహన్, ఏ ఈ ఓ సమీర్, పంచాయతీ కార్యదర్శి లింగం రాధిక, ఇఫ్కో, మద్రాస్ ఫెర్టిలైజర్స్ ప్రతినిధులు కురుప్పయ్య తదితరులున్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ బహుకరణ

**రాజాపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :**



రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ ఒకటి కేంద్రంకు ఎర్రబోయిన శ్రీహరి భాగ్యలక్ష్మి దంపతులు మంగళవారం పిల్లల కోసం ఫ్యాన్ బహుకరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి కృతజ్ఞతలు చెప్పారు.

## వరద ఉధృతికి తెగిన కాసరాజు కుంట

**త్రిపురారం. ప్రభాతవార్త;**



మండలంలోని బాబు సాయి పేట గ్రామ శివారులో గల కాసరాజు కుంట నిండుగా ప్రవహించి అలుగు పోయడంతో రోడ్డుపై పెద్ద గా కొట్టుకుపోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాటు సాగర్ కాలవనీటితో నల్లకుంట చెరువు నుండి కాసరాజు కుంటకు భారీగా వరద ప్రవాహం రావడంతో బాబు సాయి పేట మిర్యాలగూడ ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డు 10 మీటర్ల మేర కొట్టుకుపోయి వాహనదారులు, ప్రజలు, రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతోపాటు కుంట కింద సుమారు 25 ఎకరాల పంట పొలాలు దృష్టికి కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయామ ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుంట నీరు పంట పొలాలకు గతంలో ఏర్పాటు చేసిన చిన్నగూ నలతో నీ రు పూర్తిగా డిశ్చార్జ్ కాక రహదారిపైకి వచ్చి కొట్టుకుపోయిన పరిస్థితి నెలకొందన్నారు. దీంతో రైతులు తమ పంట పొలాలకు వెళ్లలేక, మిర్యాలగూడ కు గ్రామస్తులు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ వర్షాలు వస్తే జల ప్రవాహం అధికమై అలుగు పోయడంతో రహదారి ఎక్కువగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి తాత్కాలికంగా కాంక్రీట్ తో పెద్ద గూ నలను ఏర్పాటు చేసి రహదారిని పునరుద్ధరించాలని పలువురు కోరుతున్నారు.

## తోపుడు బండ్లు,డబ్బా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

చండూరు,14అక్టోబర్,ప్రభాతవార్త: చండూరు మున్సిపల్ కేంద్రంలో గల తోపుడు బండ్లు,డబ్బా దుకాణాలను తొలగించాలని ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని,వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ

సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.లక్ష్మినారాయణ మంగళవారం కార్మికులతో కలిసి మున్సిపల్ కమీషనర్ ఎల్.మల్లేశంకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో తోపుడు బండ్లు,డబ్బా దుకాణాలు పెట్టుకొని సుమారు 100 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని,రోడ్డు నిర్మాణం పేరుతో మున్సిపల్ అధికారులు వారిటిని తొలగించాలని కార్మికులకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని కోరారు.అదేవిదంగా కార్మికులకుగుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్, రుణాలు ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు.స్పందించిన మున్సిపల్ కమీషనర్ ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగకుండా వ్యాపారాలు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జెరిపోతుల ధనుంజయ్,సీనియర్ నాయకులు



మోగదాల వెంకటేశం, తోపుడుబండ్లు,డబ్బా దుకాణా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరిగి యాదయ్య ,గంట యాదగిరి,దేవయ్య, వాజిద్,నరసింహ, జక్కలి నాగరాజు, ఎాణి, వండలి వెంకటేశం,జహంగీర్,అంజమ్మ,పూలమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## చేనేత కార్మికురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



గట్టుప్పల్,14అక్టోబర్,ప్రభాతవార్త: ఇటీవల అప్పుల బాధ తాళలేక ఉరివేసుకుని ఆత్మహత్యే చేసుకున్న చేనేత కార్మికురాలు అప్పం యాదమ్మ కుటుంబాన్ని తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళావిభాగం అధ్యక్షురాలుగుంటుక రూప సదాశివ్ మంగళవారం పరామర్శించి,వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో చిన్న కోట్ల సప్నారాజ్,నోముల రేఖ,మదూర్ శశికళ,ఆడెపు శాంతిలతోపాటు పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం శ్రవణ్‌కుమార్,ఎల్‌బి నగర్ పద్మశాలి సంఘం సర్కిల్ మీడియా కన్వీనర్ ఏలే మహేష్ నేత,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతు డీలా..

చండూరు రూరల్,14అక్టోబర్,ప్రభాతవార్త: చండూరు మండలంలోని ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాలలో పత్తిచేనులో మొలకలు వస్తున్నాయని, వర్షం,ముసురు కారణంగా కూలీలు దొరకడంలేదని ,దీంతో పత్తి చేను తడిసిపోతుందని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు.సకాలంలో వర్షాలుపడక పత్తి దిగుబడి తగ్గిందని బాధపడుతున్న రైతులు ఎంతో కొంత పండిన సైతం అకాల వర్షానికి తడిసి పాడై పోవడంతో రైతన్నలు దిగాలు పడి,ఆంధోళన చెందుతున్నారు.ఇట్టు సరైన దిగుబడిరాక,వచ్చిన



కొద్దిపంటైనా ఆసరా అవుతుందనుకున్న తరుణంలో అనుకోకుండా కురిసిన వర్షాలకు తడిసిన పత్తి మొలకలు వస్తుందని వాపోయారు.పత్తి చేలు వేసిన తరువాత సరిగ్గా వానలు పడక అక్కడక్కడా చెట్టు ఎండిపోగా,అక్టోబర్‌లో పత్తి చేతికొచ్చే సమయంలో వర్షాలు పడటంతో లబ్ధి పురుగు ఎక్కువై పత్తిచేలుపాడవడం జరుగుందని రైతులు వెల్లడించారు. అప్పులు చేసి పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావో అని దిగులు చెందుతున్నారు.తడిసిన పత్తికి రేటుకూడా రాదని,దళారులు ఇదేసమయంగా భావించి మోసం చేస్తున్నారని తక్కువ రేటుకు కొనడానికి చూస్తున్నారని అన్నారు.మూడు నాలుగు సార్లు ఏరే పత్తి ఒకటి రెండు సార్లకే లూటీ పోయే పరిస్థితి ఏర్పడిందని,దీంతో నానా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.సకాలంలో వర్షాలు కురవకపోవడం,అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని పత్తి రైతులు కోరుతున్నారు.

## నేటి నుండి ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు

నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త

నేరేడు చర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 15 నుండి నెలరోజుల పాటు మూడు నెలల వయస్సు దాటిన ఆవులు గేదెలకు 7వ విడత ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పెంచికల్ దిన్న పశువైద్యాధికారి డి. నరేష్ మంగళవారం తెలిపారు, గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమానికి అందుబాటులో ఉన్న సిబ్బందితో కలిసి నాలుగు పశువైద్య బృందాలను ఏర్పాటు చేసినాట్లు తెలిపారు,నెల రోజుల పాటు ప్రతి గ్రామాన్ని సందర్శించి, మూడు నెలల వయస్సు పైబడిన గేదెలు గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని, రైతులు తమ పశువులకు టీకాలు వేయించుకొని, గుర్తింపు కోసం చెవిపోగు వేయించుకొని,"భారత్ పశుధన్ యాప్" లో నమోదు చేసుకుని గాలికుంటు వ్యాధి రహిత వాతావరణంకోసం సహకరించాలని కోరారు

## శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకము..

హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 14,ప్రభాతవా



మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము ఘనంగా మంగళ వారం నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామి వారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, యరగాని గురవయ్య, సురభి సైదులు,మంచాల శ్రీధర్ ,కవిత, గుర్రం వెంకన్న, తోకల సైదులు,గువ్వల వీరబాబు, సిద్దెల ప్రవీణ్, గండు వెంకన్న, గువ్వల నరేష్, ముడుంబై లక్ష్మి,అనసూర్యమ్మ,ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, అయ్యప్ప మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## బూరుగడ్డ దేవాలయానికి కంప్యూటర్ బహుకరణ.

.హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 14 , ప్రభాత వా

బూరుగడ్డ గ్రామంలోనిశ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానానికి కంప్యూటర్ బహుకరించినట్లు ఆలయ ఈవో ఎంపీ లక్ష్మణరావు తెలిపారు. పట్టణానికి చెందిన యశ్విత కంప్యూటర్స్ యజమాని కనితి గోపి ,జ్యోతి దంపతులు సుమారు 25 వేల రూపాయల విలువ గల కంప్యూటర్ ని బహూకరించినట్లు తెలిపారు. దాతను ఆలయం తరపున శేష వస్త్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, యరగాని రమేష్, వై ఉపేందర్ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

గరిడేపల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : ప్రతి వంద మరణాల్లో దాదాపు పది మరణాలు గుండెపోటుతోనే సంభవిస్తున్నాయని, గుండెపోటు వచ్చిన వెంటనే సిపిఆర్ చేయడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని గరిడేపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి నరేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గరిడేపల్లి జెడ్‌పిహెచ్ఎస్ , కేజీబీవీ పాఠశాలల్లో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సి పి ఆర్‌పై అవగాహన కలిగి ఉండటం అత్యవసరమని సూచించారు. దీంతోపాటు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని, ప్రతిరోజూ నడక, వ్యాయామం, యోగ, ధ్యానం చేయాలని, ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలని సూచించారు. ఆహారపు అలవాట్లలో జంక్ ఫుడ్‌ను నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎన్. అంజయ్య, అశోక్, ఉపాధ్యాయులు సాయిలు, ఏఎన్ఎం అంజలి, ఆశా కార్యకర్తలు ఉమా, ఉపేంద్ర, సైదమ్మతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్-గాజా ల శాంతి ఒప్పందం చారిత్రాత్మకం

హుజూర్‌నగర్ టౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త : దక్షిణ ఆసియా ఖండంలోని ఇజ్రాయిల్ – గాజా ప్రాంతంలో యుద్ధ ఛాయలు ముగిసి శాంతి నెలకొనడం చారిత్రాత్మక గొప్ప విషయమని టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా ఇజ్రాయిల్ పాలస్తీనా దేశ ప్రజలు కంటికి నిద్రలేకుండా, ప్రాణభయంతో అల్లాడిపోవడంతో పాటు వంద లాదిమంది ఈ యుద్ధంలో అమాయకులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ర దేశం అమెరికా చొరవతో నేతల చరిత్రాత్మక శాంతి ఒప్పందం కుదిరి యుద్ధం నుంచి శాంతి వైపు అడు గులు వేయడం స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ సమావేశం లో నాయకులు నాగరాజు, రాము, రాజేష్, వరలక్ష్మి పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టంగా నాకా బంధి

చింతలపాలెం ( ప్రభాత వార్త) అక్టోబర్ 14:



ఆంధ్ర. తెలంగాణ ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలైన ముక్త్యాల దొండ పాడు రోడ్డు నందు, పులిచింతల ప్రాజెక్టు వద్ద, మంగళవారం నాకా బంధి నిర్వహించినట్లు ఎస్సై సందీప్ రెడ్డి తెలిపారు. నాకాబంది రెండు బృందాలుగా ఏర్పడి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. నాకా బందీ లో అక్రమంగా ఇసుక, బియ్యం, పశువుల, గంజాయి రవాణా జరగకుండా తనిఖీలు పకడ్బందీగా చేశామన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలు, నెంబర్ ప్లేట్లు లేని, కాగితాలు లేని, వాహనాలకు చలాన్లు విధించడం జరిగిందని, అదే విధంగా ఫింగర్ ప్రింట్ పరికరాల ద్వారా పాత నేరస్తులను అనుమానితులను గుర్తించడం కొరకు తనిఖీ చేయడం జరిగింది. ఈ నాకా బంధి లో మేళ్ళచెరువు ఎస్సై పరమేశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిగూడ ఎస్ఐపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

మర్రిగూడ,14అక్టోబర్,ప్రభాతవార్త: మర్రిగూడ ఎస్ఐ ఎం.కృష్ణారెడ్డి తమపై అక్రమంగా కేసులు నమోదు చేశారంటూ దామెర భీమనపల్లి గ్రామ యువకులు మంగళవారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ దసరా మరుసటిరోజు తాము గ్రామంలో ప్రశాంతంగా హిందువులు అంతా కలిసి దుర్గామాత విగ్రహం ఊరేగిస్తున్నామని,ఆ సమయంలో అక్కడికి ఎస్ఐ కానిస్టేబుల్‌తో వచ్చి సౌండ్ బాక్సుల విషయపై అనవసరంగా వాగ్వాదం చేశారని చెప్పారు. తాము గ్రామంలో ఉండకుండా, ఉద్దేశపూర్వకంగా రిమాండ్ చేసి జైలుకు పంపిస్తా, రౌడీషీటర్ ఓపెన్ చేస్తానంటూ అక్రమంగా తమపై కేసులు పెట్టి బైండోవర్ చేసి తమ జీవితాలను నాశనం చేస్తున్నారని యువకులు ఆరోపించారు.ఈ విషయంపై ఎస్ఐకి ఫిర్యాదు చేశామని తెలిపారు.

## గురుపూజోత్సవ ఆహ్వానము

మర్రిగూడ,14అక్టోబర్,ప్రభాతవార్త: మర్రిగూడ మండల ప్రజా పరిషత్‌నందు నేడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఎంఈవో శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు.

## మెరుగైన భద్రతా రక్షణ కల్పించడమే లక్ష్యంగా నాఖాభంది

హుజూర్ నగర్ క్రైమ్ ,అక్టోబర్ 14 ,ప్రభాతవార్త :



ప్రజలకు మెరుగైన భద్రతా, రక్షణ కల్పించడమే లక్ష్యంగా పోలీసు నాఖాభంది నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ మోహన్ బాబు చెప్పారు .ఎస్పీ నర్సింహ ఆదేశాలతో మంగళవారం సిబ్బంది తో కలిసి హుజూర్ నగర్ పట్టణంలో మేల్లచెరువు , వేపలసింగారం రోడ్ లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు . ఎఫెక్టివ్ పోలీస్ , విజుబుల్ పోలీసింగ్ ఉద్దేశంలో భాగంగా పోలీసు నాఖాభంది నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు . పలు వాహనాల డాక్యుమెంట్లు పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానంతో పలువురి బయోమెట్రిక్ పరిశీలించారు.ఈ నాఖాబంది ద్వారా అక్రమ రవాణా, అనుమానితుల, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా చేసే వారి కదలికలు ,అంతర్రాష్ట్ర ,అంతర్ జిల్లా నేరస్తుల కదలికలు గుర్తించి నివారిం చడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా చేపట్టడం జరిగిందని ఎస్ఐ తెలిపారు .

# పోషణ మాసం - పౌష్టికాహారమే ఆరోగ్యానికి మూలాధారం

కట్టంగూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త,

పౌష్టికాహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలమని, సమతుల ఆహారం ద్వారా సుస్థిర ఆరోగ్యం, సుభిక్ష జీవితం సాధ్యమని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో పోషణ మాసాన్ని నిర్వహించడం ద్వారా గ్రామీణ విద్యార్థుల్లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. మంగళవారం కట్టంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'పోషణ అవగాహన - ఆరోగ్య పరీక్షలు - బాల్య వివాహాల నిర్మూలన' కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధి కారి అంబటి అంజయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తైన పిల్లలు, తల్లుల ఆరోగ్య పరిరక్షణకు పోషణ అభియాన్ ఒక మహత్తర కార్యక్రమం. విద్యార్థులు పౌష్టికాహారాన్ని అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితానికి బాట వేయాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐసిడీఎస్ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పౌష్టిక ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద నకిరేకల్ వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య



పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు శారద రాణి, పద్మావతి, ఆశ్రిత సంస్థ ప్రతినిధి రూప్సీ, డాక్టర్ కే. ప్రియాంక, డాక్టర్ ఎం. రామ్‌రెడ్డి, ఫార్మసిస్ట్ కే. విజయ్‌కుమార్, ఏఎన్ ఎం ఉదయ, అంగన్‌వాడీ టీచర్లు జి. పద్మ, భిక్షమమ్మ, ఎన్. చంద్రకళ, ఎం. మంగమ్మ, ఆర్. లలిత కుమారి, కే. సైదమ్మ, సిహెచ్. శోభరాణి, బి. సంధ్య, సిహెచ్. వాణి, హసీనా తదితరులు పాల్గొన్నారు. తదనంతరం బాల్య వివాహాల నిరోధం, పౌష్టికాహారంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, విజేతలకు ఐసిడీఎస్ శాఖ తరపున బహుమతులు ప్రదానం చేశారు.

# రైతులు అధిక దిగుబడిని సాధించాలి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 14, ప్రభాతవార్త,



రైతులు నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వేరుశనగ విత్తనాల ను సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచించారు. మంగళవారం మండలం లోని ఐటిపాముల గ్రామంలో రైతు వేదికలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి ప్రోత్సాహక పథకంలో భాగంగా రైతులకు 100 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ వేరుశెనగ విత్తనాలను తీసుకొని సాగుచేస్తున్న రైతులు వ్యవసాయ శాఖ వారి



సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, నకిరేకల్ ఏడిఏ ఎండి జానీమియా, మండల తహసిల్దార్ పుష్పలత, మండల వ్యవసాయ అధికారి వై.గిరిప్రసాద్, మాజీ జెడ్పిటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఎల్ల పెద్దరాములు, వెంకట్ రెడ్డి, మహేశ్వరం నగేష్, ఐటిపాముల మాజీ సర్పంచ్ బెజవాడ సరోజన సైదులు, మాజీ ఉప సర్పంచ్ ముత్యాల లింగయ్య, ఏఈఓ లు రమణ, పరశురాం, నవీన్ ఉన్నారు.

# ప్రజాధనం పారదర్శకంగా వినియోగించాలి

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్కు ఫిర్యాదు

## గ్రామంలో అధికారుల విచారణ



**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 14** యల్లారెడ్డిగూడెం గ్రామంలో నిధులు దుర్వినియోగం జరిగిందని ఇటీవల బిఎస్పి నాయకులు వాడపల్లి నవీన్ జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల



మేరకు నల్గొండ జిల్లా డిఎల్పిఓ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం గ్రామానికి విచారణకు విచ్చేశారు.ఈ సందర్భంగా వాడపల్లి నవీన్ మాట్లాడుతూ,"గ్రామంలో చేయని పనులను చేసినట్టుగా ఎంబీలు సృష్టించి చెక్కులు జారీ చేశారు. ప్రజా ధనం దుర్వినియోగం జరిగినందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సంబంధిత రికార్డులను వెంటనే సీజ్ చేసి సమగ్ర విచారణ జరపాలి. లేకపోతే ఆందోళన పెద్ద ఎత్తున కొనసాగుతుంది" అని అన్నారు.విచారణ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. ప్రజా ధనం పారదర్శకంగా వినియోగించాలనే డిమాండ్‌ను ప్రజలు వ్యక్తం చేశారు.

# మారం వెంకటరమణారెడ్డికి 2025 రాస్ ఫెలోషిప్ అవార్డు

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 14** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం సీనియర్ అధ్యాపకుడు డా మారం వెంకటరమణారెడ్డి వ్యవసాయ, అనుబంధ మార్కెట్ల, సాంప్రదాయక సంతల పై పరిశోధనలకు గాను వెస్టర్న్ గాడ్స్ రిసర్చ్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు 2025 రాస్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. మారం వెంకట రమణారెడ్డి తన పిహెచ్డి నుండి సాంప్రదాయక మార్కెట్లపై విస్తృతమైన పరిశోధనలు చేస్తూ ఆ రంగంలో రైతులకు, చిరు వ్యాపారులకు సహాయకారిగా తన పరిశోధన ఫలాలు నిలవడం సంతోషకరమని, ఈ అవార్డు ద్వారా అందుకు తగిన గుర్తింపు లభించడం ఆనందదాయకమని మారం వెంకటరమణారెడ్డి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి , కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.






# చిన్నతనంలోనే సేవ భావం

డిండి అక్టోబర్ 14, ప్రభాతవార్త,



మండలంలోని తవక్లాపూర్ నకు చెందిన ఎలిమినేటి నరేష్ తన కుమారుడు ఎల్మినేటి జయంత్ పుట్టినరోజు సందర్భంగా తవక్లాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తన కుమారుడి తోటి చిన్నారులకు పలుకలు అందజేశారు. అంగన్వాడి కేంద్రం టీచర్లు, ఆయా మరియు చిన్నారులు, గ్రామ యువకులు అందరూ ఎల్మినేటి జయంత్ కు పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియజేస్తూ అందరు కూడా అభినందించారు. చిన్న తనంలోనే తండ్రి చేత ఇలాంటి కార్యక్రమాలు చేయించడం వారిలో చిన్న తనంలో చేసిన సేవ భావం ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఇలాంటి కార్య క్రమాలను భవిష్యత్తులో చేయడానికి మంచి అలవాటుగా ఉండిపోతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మిద్దె విమల,బయ్యా రమావెంకట్,ఎల్మినేటి నరేష్,ఎనమల్ల నవీన్, నల్లవెల్లి సీతారాం రెడ్డి,ఎల్మినేటి ప్రణయ్, కాలూరి నరేందర్, మహమ్మద్ ఆదిల్ పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి నారాయణస్వామి మాస కల్యాణోత్సవం

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 14

మండలంలోని కక్కిరేణి , మాంద్ర, చిన్నతుమ్మలగూడం నార్కెట్‌పల్లి శివారులో ని అనంత స్వర్ణగిరి శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయము మరియు శ్రీ మహా లక్ష్మీదేవి అమ్మ వారి దేవాలయం లో శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ ఋతువు, ఆశ్వయుజ మాసం బ++ త్రయోదశి తేదీ 19/10/25 ఆదివారం ఉదయము 10:31 ని శ్రీ శ్రీ మహాలక్ష్మి నారాయణ స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి అనుగ్రహాన్ని పొందగలరని,ఆసక్తి గల దంపతులు కళ్యాణం పై కూర్చోవాలని కోరారు. కళ్యాణోత్సవం అనంతరంమధ్యాహ్నం 12:30 గంటలకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని శ్రీ రామదాసు సేవా సమితి అధ్యక్షులుఉంద్ర లింగారెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 9849383621 సంప్రదించాలని కోరారు.

# కొబ్బరికాయల టెండర్ ని రద్దు చేయాలి....

**నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 14** నేడు మండలంలోని ఎల్లారెడ్డిగూడ గ్రామపంచాయతీలో కొబ్బరికాయ వేలం పాట గ్రామపంచాయతీ నిర్వహించనున్నారు,నాలుగు సంవత్సరాల నుండి 43 లక్షల 50 వేల రూపాయలు కొబ్బరికాయ వేలంపాట డబ్బులు బకాయిపడి ఉన్నారు, ఇట్టి డబ్బులు రికవరీ చేయకుండా వేలం నిర్వహిస్తున్నట్లు, చెరువుగట్టు రోడ్ లోని దుకాణదారులంతా ఏకమై గ్రామపంచాయతీకి వచ్చిన డిఎల్పిఒ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శిని కలిసి రేపు జరగబోయే కొబ్బరికాయ వేలంపాటను రద్దు చేయవలసిందిగా దరఖాస్తు ఇచ్చినారు, కొబ్బరికాయ వేలంపాట నిర్వహించడం వల్ల వచ్చే డబ్బులు పాటదారులు సరిగా కట్టకపోవడం మరియు గ్రామపంచాయతీకి వచ్చిన డబ్బులు దుర్వినియోగం జరగడం గ్రామాభివృద్ధికి ఉపయోగపడకపోవడం అందువలన వేలంపాట రద్దు చేయవలసిందిగా కోరడం జరిగింది, దరఖాస్తు ఇచ్చిన వారిలో దుకాణదారులు రేగట్టె.శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల మధుసూదన్ రెడ్డి,నల్ల చంద్రశేఖర్, నల్ల సర్దార్, వనం శంకర్, వద్దేపల్లి లింగస్వామి, చిక్కుల రవి, నంద్యాల మంజుల, నంద్యాల లావణ్య, ఆర్ల మమత,మేడి యాదమ్మ, వనం మంగమ్మ,తోకల జయమ్మ,ఎస్కే ఫాతిమా, కొరివి మణెమ్మ,చిక్కుల విమల, మేడి ఎల్లమ్మ, ఉప్పునూతల మల్లమ్మ, కల్లూరు అంజయ్య, కల్లూరు అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడంలో మిల్లర్లు సహకరించాలి





జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, అక్టోబరు 14:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వానాకాలం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మిల్లర్లు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 2025 26 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పై సంబంధిత శాఖల అధికారులు, జిల్లా రైస్ మిల్లర్ల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వానాకలం ధాన్యం కొనుగోలులో రైతులు నాణ్యతా ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మిల్లులకు పంపించే విధంగా జిల్లా యంత్రాంగం తరఫున అన్ని చర్యలు తీసు కుంటామని చెప్పారు. మిల్లర్లు తక్షణమే మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ట్రాన్స్పోర్టర్లు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హమాలీల సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. వానాకాలం ధాన్యం కొనుగోలు లో భాగంగా రైస్ మిల్లర్లు 5 రోజుల్లో బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని కోరారు. మిల్లర్లకు సంబంధించిన సమస్య లన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం మద్దతు ధరపై రూపొందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. జిల్లా రైస్ మిల్లర్ల సంఘం తరఫున ప్రజల ఆరోగ్య సంక్షేమానికై ఎక్స్ రే యంత్రాన్ని అందించడం పట్ల జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లను అభినందించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, అలాగే మిల్లుల వద్ద రైతుల నుండి కమిషన్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే చర్యలు తీసు కుంటామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని రైతులు తీసుకు రావాలని, ఆ విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులతో కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు శ్రీనివాస్, నారాయణ, భద్రాద్రి, యాదగిరి, తదితరులు మాట్లాడుతూ పూర్తి నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొను గోలు చేసి మిల్లులకు పంపించాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ చార్జీలను ప్రభుత్వం ద్వారా వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని, గోదాముల్లో బియ్యం నిల్వ ఉంచేందుకు కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, మిల్లర్ల ప్రతినిధులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




## ఈనెల 25న నల్లగొండలో సదర్ సమ్మేళనం

సదర్ సమ్మేళనానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన అఖిల భారత యాదవ సంఘం..

సంబంధిత పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి



**నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 14 :** ఈనెల 25న నల్లగొండ ఎన్జీ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని యాదవ సంఘం నేతలు స్వయంగా కలిసి ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాదులోని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ సంఘం నేతలు కలిశారు. ఈ సందర్భంగా సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనం పోస్టర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు, మాజీ కౌన్సిలర్ అల్లి సుభాష్ యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ (దేవుని వెంకన్న), మద్ది శ్రీనివాస్ యాదవ్, గంగుల చందు వంశీ యాదవ్, బెల్లి నాగరాజు యాదవ్, చినబోయిన వెంకన్న యాదవ్, శివ, వంశీ, లింగయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి

మరిన్ని క్రీడా సౌకర్యాల కల్పనకు కృషి ..

మున్సిపల్, జిల్లా యంత్రాంగం నుంచి నిధుల కేటాయింపు చేస్తాం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 14 :** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె ఎన్జీ కళాశాల మైదానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు విషయమై ఉదయపు నడక ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఎన్జీ కళాశాల మైదానం నల్గొండకు ఒక మంచి గుర్తింపు అని అన్నారు. ఎన్ జి కళాశాల మైదానంలో మంచి క్రీడా సౌకర్యాలను కల్పించే విషయంలో మున్సిపల్, జిల్లా యంత్రాంగం నిధులతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, హైమాస్ లైట్లు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ జిమ్ కు మరమ్మతులు, అదనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి అత్యవసర సౌకర్యాలన్నిటిని కల్పించే విషయంపై దృష్టి సారిస్తామని, ఇందుకు గాను సంబంధిత అధికారులు అంచనాలు రూపొందించి సమర్పిస్తే త్వరితగతిన వాటిని చేపట్టేందుకు చర్యలు తీసు కుంటామని చెప్పారు. అలాగే ఎన్ జి కళాశాల మైదానం స్థలాన్ని ఎవరు ఆక్రమించుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు ప్రసాద్, రేపాల మదన్మోహన్, డాక్టర్ పుల్లారావు, గోనారెడ్డి, పసల శౌరయ్య, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, లింగయ్య, మాజీ కౌన్సిలర్ మిర్యాల యాదగిరి, రాచకొండ గిరి, వెంకన్న, యాస వెంకట్ రెడ్డి, సరళ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువా, మొమెంటులతో సత్కరించారు.

## 108 అంబులెన్స్ లను తనిఖీ చేసిన జీవీకే ఈఎంఆర్ఐ అధికారులు

నల్లగొండ ప్రభాతవార్త అక్టోబరు 14 :



నల్గొండ జిల్లాలోని 108 అంబులెన్సులను జీవీకే ఈఎంఆర్ఐ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో ఉన్న అన్ని రకాల పరికరాల పని తీరును, మందులను పరిశీలించి అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల మందులను పర్యవేక్షించుకుంటూ అన్ని రకాల పరికరాలను నిత్యం పని చేసే విధంగా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట నల్గొండ 108 జిల్లా ప్రోగ్రాం మేనేజర్ మధు, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టా భూమిలో స్మశాన వాటిక ఏర్పాటును అధికారులు వెనకకు తీసుకోవాలి

నల్లగొండ, ప్రభాతవార్త, అక్టోబరు 14 :



పట్టా భూమి కలిగి ఉండి ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూమిని క్రిస్టియన్స్ కు స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని రైతులు అధికారులను కోరారు. మంగళవారం సంబంధిత రైతులు విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ మండలం చర్లగౌరారం రూటులో 130 సర్వే నెంబర్ లో 15 ఎకరాల ప్రభుత్వ భూమి గతంలో కొందరు రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. అందులోనే మూడెకరాల భూమిని స్మశాన వాటిక కోసం జిల్లా కలెక్టర్ అలర్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ఆర్డీవో కోర్టులో విచారణ జరుగుతుండగా మంగళవారం అధికారులు అట్టి స్మశాన వాటిక కోసం 1956 సంవత్సరాల నుండి పట్టా కలిగి సాగు చేసుకుంటున్నా మారెడ్డి వెంకట్ రెడ్డి, పోతరాజు పరమేష్, పెరిక రాములు, రెడ్డిమల్ల పరమేష్, బూరెడ్డి యాదమ్మ, మనిమద్దె లింగస్వామి, మనిమద్దె మల్లయ్య అనే రైతుల భూములలో దౌర్జన్యంగా అధికారులు బాట తీయడానికి ప్రయత్నం చేసిరని రైతులు ఆరోపించారు. రైతుల భూములు కాపాడాల్సిన అధికారులే ఒక సొసైటీ కోసం మా నోటికాడి భూములను లాక్కోవడం ఎంతవరకు న్యాయమని ఆరోపిస్తున్నారు. దీని వెనకాల బడా నాయకుల కుట్రలు దాగి ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. స్మశాన వాటిక పేరుతో ఏదో కుట్రలు పన్నుతున్నారని పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం వేసినట్టు మా పేదల భూములను లాక్కోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత

**దేవరకొండ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మండలంలోని ముదిగొండ గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల సమస్యలు, సిలబస్ అంశాలను తెలుసుకున్నారు. హాస్టల్లో సరైన వసతులు, రక్షణ లేదని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. జడ్జి సందర్శించిన సమయంలో హాస్టల్ వార్డెన్, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినీలు అందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆమె వెంట లాయర్లు ఉమా మహేశ్వర్, కర్నాటి సురేష్, షౌకత్ అలీ, అశోక్, రాములు, శ్రీకాంత్, కృష్ణ, గణేష్, కోర్టు సిబ్బంది, పోలీసులు ఉన్నారు.



## బాలికలు అన్ని రంగాల లో ముందుండాలి

:ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి

*రామన్నపేట, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):*

అన్ని రంగాలలో ముందుండాలని, వారికి సంరక్షణ ఎంతో అవసరమని ప్యానెల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల ,కళాశాల లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆదేశానుసారంతో, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానెల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కు 460 విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బాలికల చట్టాలు,




బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సీఎంను కలిసిన భువనగిరి ,ఆలేరు ఎమ్మెల్యేలు

*భువనగిరి ,అక్టోబర్ 14 (ప్రభాతవార్త):*



జూబ్లీహిల్స్ లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో బుధవారం ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి ఎమ్మెల్యే నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తి చేసి స్థానిక ప్రజలకు సాగునీటి సదుపాయాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్థానిక ప్రజలకు భరోసా కల్పించాలని ఎమ్మెల్యేకు సూచించారు . ఆలేరు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న కృషిని అభినందిస్తూ, ప్రజలతో ఎల్లప్పుడూ సన్నిహితంగా ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పూర్తి శ్రద్ధ పెట్టాలని, కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని సీఎం సూచించారు.అదేవిధంగా, పార్టీ బలోపేతం దిశగా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చినట్లు సమాచారం. భువనగిరి నియోజకవర్గం లో నెలకొన్న పెండింగ్ సమస్యలను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి దృష్టి తీసుకుపోగా సానుకూలంగా స్పందించారు. అందుకు అవసరమైన నిధులను త్వరలో విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## అండర్ పాస్ వద్ద వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలి



*రామన్నపేట, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):*

కొమ్మాయిగూడెం అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం వచ్చినప్పుడు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం స్థానిక రైల్వే స్టేషన్లో ఎస్.ఎస్ కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ ముందు చూపు ప్రణాళిక లేకుండా నిర్మించడంతో వర్షం పడిన ప్రతీసారి ప్రయాణాలు స్తంభించిపోతున్నాయని, నిత్యం వందలాది వాహనాలు హైదరాబాద్ వెళ్ళడానికి ఈ రహదారే ప్రధానంగా ఉందని,వర్షపు నీరు రావడంతో నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పాడాల్సి వస్తుందని తెలిపారు.వెంటనే రైల్వే అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించి నీటిని తొలగించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర కాటమయ్య, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం, శానగొండ రాము, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి. స్టేట్ డ్రగ్ టాస్క్ ఫోర్స్

*బీబీనగర్, అక్టోబర్ 14 (ప్రభాత వార్త*

: రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని స్టేట్ డ్రగ్ టాస్క్ ఫోర్స్ టీమ్, జాయింట్ డైరెక్టర్ టిబి డాక్టర్ రాజేశం అన్నారు. మంగళవారం తెలంగాణా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలతో మండలంలోని కొండమడుగు పిహెచ్సిని సందర్శించి పిహెచ్సిలోని అన్ని రికార్డులు, ఫార్మసీ నిల్వలు, టిబి నోటిఫికేషన్ల రేటు, ఇతర ఆరోగ్య కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిహెచ్సిలో అవసరమైన, అత్యవసరమైన మందుల సరఫరా తగినంతగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేకంగా టిబి చికిత్సలో ఉపయోగించే మందులు, ఇంజెక్షన్ల నిల్వలు సరిపడా ఉండాలని ఆదేశించారు. టిబి కేసుల నోటిఫికేషన్ వ్యవస్థలో మరింత దృష్టి పెట్టి, క్రొత్త కేసుల నమోదు, నిర్దిష్ట నివేదికలు సమయానికి పంపే



విధానాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. దీనివల్ల టిబి వ్యాప్తి నియంత్రణకు మరింత సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ డ్రగ్ టాస్క్ ఫోర్స్ టీమ్ సభ్యులు (డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ నల్గొండ) డాక్టర్ పుట్ల శ్రీనివాస్, (డిస్ట్రిక్ట్ టిబి కంట్రోల్ ఆఫీసర్ నల్గొండ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, (డిస్ట్రిక్ట్!! ఫార్మసీ ఆఫీసర్, నల్గొండ డాక్టర్ వీరారెడ్డి, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

## జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా ఆకుల నరేష్ నియామక పత్రం అందజేసిన కల్వకుంట్ల కవిత



*భువనగిరి రూరల్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త):*

యాదాద్రి భువనగిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా ఆకుల నరేష్ నియమిస్తూ మంగళవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామక పత్రం అందజేసి మాట్లాడారు ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రతి కార్యకర్త పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజీత్ రావు,యువజన విభాగము రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి,మంచాల సంతోష్, మచ్చ చక్రవర్తి,మహవీర్ పాండే, మండువా వినయ్, ప్రమోద్ యాదవ్, గణేష్, సంపంగి సురేష్,మల్లేష్ , రాము,మండువ మహేష్,జెల్రిపోతుల సాయి ,దిండిగళ్ల సాయి, పుట్ట పవన్ కుమార్, బింగి శ్రీకాంత్, నవీన్ రెడ్డి,ఎండి ఆసిఫ్,ఎండి అఫ్రోజ్,వల్లపు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

*వలిగొండ అక్టోబర్ 14 (ప్రభాతవార్త*

: ఆకస్మిక వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు వర్షాల భారి నుండి ధాన్యాన్ని తడవకుండా చూసుకోవాలని, ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి మార్కెట్ యార్డుకు మిషన్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, మిషన్ ను వాడుకోవడానికి గంటకు 2500 రూపాయలు ఖర్చవుతుంది. పెద్ద రైతులు మాత్రమే దీన్ని వాడుకోవడానికి బాగుంటుందని సూచించారు. ఈ మిషన్ లో 25 లోపు మ్యాచర్ ఉంటేనే అది పనిచేస్తుందని, లేనియెడల అది పనిచేయదని సూచించారు. ఖర్చుతో కూడుకున్నందున రైతులు ముందుకు వస్తారా రారా వేచి చూడాలని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో, పిఎసిఎస్



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టెంట్లు, మంచినీటి వసతి, లైట్లు తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు చూసుకోవాలి అని అన్నారు. రైతులు సీరియల్ ప్రకారం ధాన్యాన్ని అమ్ముకోవాలని, ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసిందని అందుకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బీమా నాయక్ సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, డి ఎం ఓ సబిత, తాసిల్దార్ దశరథ, ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి అంత్యక్రియలకు వెళ్లొస్తూ మృతి

*అడ్డగూడూరు, అక్టోబర్ 14 (ప్రభాత వార్త):*

స్నేహితుడి అంత్యక్రియలకు వెళ్ళొస్తూ బైకుపై నుండి జారిపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అర్వపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కుంభం రాజు గౌడ్(29) భువనగిరిలో స్నేహితుడి అంత్యక్రియలకు వెళ్లి బైక్ తిరిగి ఇంటికి వెళ్తుండగా తొర్రూరు వలిగొండ జాతీయ రహదారి చిర్రగూడూరూ చేరుకొనగా బైక్ అదుపు తప్పి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# పి ఏం బీమా సురక్ష యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కమిషనర్ శ్రీనివాస్.

*మిర్యాలగూడ. అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

పట్టణ ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి బీమా సురక్ష యోజన పథకంలో నమోదయ్యేలా చూడాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్ అత్యవసర సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు రిసోర్స్ పర్సన్స్ ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రైవేటు వ్యాపార సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులతో పాటు హోటల్స్, ఫ్లిప్ కార్డు, అమెజాన్, మీ షో, మీ జోమాటో తదితర వ్యాపార సంస్థలు పనిచేసే 18 నుండి 70 ఏళ్ల వయసు వరకు గల వారందరూ ఏడాదికి ..20 ప్రీమియంతో పథకంలో చేరాలన్నారు. జూన్ 1 నుండి మే 31 వరకు గల ఏడాది కాలం వరకు బీమా వర్తిస్తుందని ప్రమాదవశాత్తు మరణించిన పూర్తి అంగవైకల్యం కలిగిన భీమా వర్తిస్తుందన్నారు. పథకం అదనపు సమాచారం కొరకు మున్సిపల్



కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, యూనియన్ బ్యాంక్ అధికారి నవీన్, మెప్మా టిఎంసి బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు మామిడాల శ్రీనివాస్, వెంకట్ తదితరులున్నారు

# 18న బీసీల బంద్ ను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ అక్టోబర్ 14 ప్రభాత వార్త*

ఈనెల 18 తేదీన తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద గోడపత్రికలను బీసీ సంఘాలు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి యువజన, బీసీ కుల సంక్షేమ సంఘం నాయకులు అందరూ కలిసి మిర్యాలగూడ డివిజన్ బీసీ సంఘం జేఏసీచైర్మన్ గా గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బీసీ యువజన విద్యార్థి సంఘ చైర్మన్ గా గాధగోని మహేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లుగా జయరాజు, ఈశ్వర చారి, చేగొండి మురళి యాదవ్,



రాజు, బంటు వెంకటేశ్వర్లు, దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా నాగేందర్, రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు గా జయమ్మ, సావిత్రి లను ఎన్నుకున్నారు.

# కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు

కాపాస్ కిసాన్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలి.

*.సూర్యాపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు, కాపాస్ కిసాన్ ఆప్ పై అవగాహన నిమిత్తం జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మంగళవారం కలెక్టర్ చాంబర్ నందు గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకి కాపాస్ కిసాన్ ఆప్ లో స్లాట్ బుక్ చేసుకోవడానికి పూర్తి అవగాహన,కల్పించవలసినదిగా రైతులు స్లాట్ బుక్ చేసుకునే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత ఏఈఓ లు రైతులకు యాప్ నందు స్లాట్ బుక్ చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని



కొనుగోలు కేంద్రాలకు సరిపడు ఎక్విప్మెంట్ , సమకూర్చుకోవలసినదిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మార్కెటింగ్ కమిటీ సహాయ కార్యదర్శి ఎం వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్యలో ముగిసిన మెగా జాబ్ మేళా

54 మంది విద్యార్థుల ఎంపిక

*భువనగిరి రూరల్ అక్టోబర్ 14 ప్రభాతవార్త :*

భువనగిరి మండల పరిధిలోని పరిధిలోనిఅనంతారం వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో మంగళవారం మెగా జాబ్ ఫెయిర్ నిర్మాణ ఆర్గనైజేషన్, వాత్సల్య విద్యాసంస్థలు సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాత్సల్య గ్రూప్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసిజాబ్ మేళాను ప్రారంభించారు. జాబ్ మేళాలో 9 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 200 మంది జాబ్ మేళాలో పాల్గొనగా మొత్తం నాలుగు రౌండ్లు గా జరిపిన ఇంటర్వ్యూలలో 54 మందిని ఎంపిక చేసిన కంపెనీ ప్రతినిధులు ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన వారు పది రోజులలో ప్రధాన కార్యాలయంలో జాయినింగ్ రిపోర్ట్ అందజేయాలని నిర్మాణ ఆర్గనైజేషన్ ప్రతినిధి సంపత్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో ఎక్కువగా తమ కళాశాల విద్యార్థులు ఉండడం హర్షనీయమని దరిపల్లి నవీన్ కుమార్ అన్నారు. వాత్సల్య విద్యాసంస్థల ట్రెజరర్ దరిపల్లి



ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలలో మెలుకువలు నేర్పిస్తున్నామని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దడమే తమ లక్ష ్యం అని అన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీల ప్రతి నిధులకు, నిర్మాన్ ఆర్గనైజషన్ ప్రతి నిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎస్ నరేందర్ రెడ్డి, వై రామాంజనేయులు, పరమేశ్వరి, శృతి, నర్మదా, అనూష, కరుణాకర్, అకాడమీక్స్ ఇంచార్జ్ సురేష్ , రేఖా, జి వెంకటేశ్వర్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



# టీఆర్టీఎఫ్ మండల అధ్యక్షుడిగా కరుణాకర్ నియమాకం

*మాడుగులపల్లి,అక్టోబర్ 14ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్,(టీఆర్టీఎఫ్) మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా నిమ్మగోని కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గా, జగన్ లు నియామకం జరిగిన సందర్భంగా, జిల్లా అధ్యక్షులు నిమ్మగోని జనార్ధన్ ఆధ్వర్యంలో, ఎంఈఓ వెంకటమ్మ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించిన, తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ, ఉపాధ్యాయ సమస్యలపై, మండల స్థాయిలో, టీఆర్టీఎఫ్ అందరి సమన్వయం తో పోరాడుతుందని మాట్లాడారు. కార్యక్రమం లో కమిటీ సభ్యులు సతీష్, సంతోష్, నర్సింహ తదితరులున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రోత్సహించాలి

*మిర్యాలగూడ అక్టోబర్ 14 ప్రభాతవార్త*



జనవరి 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. మంగళవారం స్థానిక హౌసింగ్ బోర్డ్ లో ఐద్వా జాతీయ మహాసభల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అన్ని రంగాలలో మహిళల పట్ల వివక్షత లైంగిక దాడి జరుగుతుందన్నారు. సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు ఉందని, ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించే విధంగా చట్టాలు తీసుకురావాలన్నారు. చట్టసభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. మహిళలు సామాజిక, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనుల అరుణ, కొంపెల్లి కౌసల్య, జి మణెమ, డి. లలిత, ఎన్. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గురుకుల పాఠశాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

*గుండాల,అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

కేంద్రంలోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాల, అంగన్వాడి సెంటర్, ప్రాథమిక పాఠశాలను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఏ. భాస్కర్ రావు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం, ప్రభుత్వం అందిస్తున్న ఆహారం నాణ్యత , పరిమాణం వంటి అంశాలపై వివరాలను సేకరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వృత్తి, లక్ష్యాల గురించి తెలుసుకుని, విద్యా పట్ల అంకిత భావంతో ఉత్తమ ఫలితాలు సాధించమని, క్రీడలు, ఇతర ప్రతిభావికాస కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని విద్యార్థులకు సలహాలు ఇచ్చారు. తనిఖీ సమయంలో కొన్ని సమస్యలు బయటపడ్డాయి:మండల కేంద్రానికి దూరంగా ఉన్న పాఠశాలకు రక్షణ వలయం , సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ లేదని అదనపు కలెక్టర్ గుర్తించారు. ఆసుపత్రి 24 గంటల సేవలు అందుబాటులో లేకపోవడం, రోడ్డు సౌకర్యం లేకపోవడం, పాములు, తేళ్ల పరిస్థితులు విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానిక సిబ్బంది అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు .పాత కాంట్రాక్ట్ రద్దు చేసి ప్రహరీ గోడను పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్డు వెంట ఉన్న చెట్లను తొలగించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసే పనులు ప్రారంభిస్తానని చెప్పారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఇళ్ళు పూర్తవ్వగానే వెంటనే బిల్లులు మంజూరు చేయాలని, ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సంబంధిత అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని హౌసింగ్ ఏఈని ఆదేశించారు. మండలంలో వికలాంగ విద్యార్థులకు అందే సేవలు, వ్యాయామ పాఠశాల నిర్వహణను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చండీరాణి, ఎంపిఓ సలిం, పంచాయతీ కార్యదర్శి మున్నావర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్తి కనీస మద్దతు ధరకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

**ప్రత్తి కొనుగోళ్లలో అక్రమాలకు తావు ఉండదు**

**దళారుల దోపిడీకి" కపాస్ కిసాన్" యాప్ తో కళ్ళెం**

**రైతులు ఈ యాప్ ద్వారా నేరుగా అమ్ముకోవచ్చు మొబైల్ ఫోన్ నందు యాప్ డౌన్ లోడ్ చేసుకునీ స్లాట్ బుకింగ్ చేసుకోవాలి**

*చింతలపాలెం (ప్రభాత వార్త) అక్టోబర్ 14:*

ప్రత్తి కనీస మద్దతు ధరకు స్లాట్ బుకింగ్ తప్పనిసరని మండల విస్తరణ అధికారి ( ఏఈఓ) భవన్ అన్నారు. మంగళవారం మండలంలోని కిష్టాపురం, చింత్రియాల, నక్కాగూడెం గ్రామాల్లో



రైతులకు కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిన " కాపాస్ కిసాన్ " యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తి రైతులు కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలంటే సీసీఐ " కపాస్ కిసాన్ " యాప్ నందు ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ భూమిలో పండించిన పత్తి పంటని సులభంగా దిది। లో అమ్ముకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్ లోనే స్లాట్ బుక్ చేసుకోవాలని, కౌలు రైతులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత మాత్రమే దిది। లో పత్తి అమ్ముకోవటానికి వీలుంటుందని, పత్తిని అమ్మేటప్పుడు పాటించవలసిన నీతిశీ పారామీటర్స్ గురించి రైతులకు తెలియజేశారు.!!!కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొనటం జరిగింది

## పేకాట రాయుళ్ల అరెస్ట్

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పేకాట ఆడుతున్న నలుగురు జూదగాళ్లను అరెస్టు చేసినట్లు నేరేడుచర్ల ఎస్ ఐరవీందర్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సమాచారం మేరకు సోమవారం రాత్రి జాన్ పహాడ్ రోడ్డులోని దాన్యం కమిషన్ ఆఫీసు లో సోదా చేయగా నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు.వారి వద్ద నుండి 20,940 రూపాయలు నగదు , 2 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం

*హుజూర్ నగర్ రూరల్, అక్టోబర్ 14,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆరోగ్య సిబ్బంది కి సీపీఆర్ ఎలా చేయాలో అవగాహన నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ సీపీఆర్ అనేది గుండె ఆగిపోయిన వ్యక్తికి తక్షణం ప్రాణరక్షణ చర్య చేయడానికి ఉపయోగించే పద్ధతి అన్నారు. గుండె దడ ఆగిపోవడం , శ్వాస ఆగిపోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఛాతీపై ఒత్తిడి , కృత్రిమ శ్వాస ఇచ్చి ప్రాణాలను కాపాడవచ్చన్నారు.ఒక వ్యక్తికి గుండె దడ ఆగినప్పుడు మొదటి కొన్ని క్షణాలు అత్యంత కీలకమని ఆ సమయంలో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం 2 నుండి 3 రెట్లు పెరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ ఈ ప్రాథమిక నైపుణ్యం నేర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సీహెచ్ఓ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్లు రత్న మేరీ, శివకుమార్, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, మహిళ ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాబా హోటల్ యజమానికి 2 వేలు జరిమానా



*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలో దాబా హోటల్ నిర్వహిస్తున్న యజమానికి మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రూ 2 వేల రూపాయలు జరిమానా విధించారు. మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణం లోని పలు హోటళ్లలో మున్సిపల్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ రోడ్డులో ఉన్న న్యూ పంజాబీ ధాబాలో పారిశుద్ధం లోపం కారణంగా జరిమానా విధించినట్లు తెలిపారు.

## ఈనెల 17న వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ ం

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరా స్వామి ఆలయంలో ఈనెల 17న శుక్రవారం వార్షిక మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ అన్ని ఏర్పడటానికి పూర్తి చేశారు, ఈనెల 17 న ఉదయం 6:30 గంటలకు మామిడి తోరణం అలం కరణ , అభిషేకాలు పుష్పా ర్చన, ఉదయం10:30 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, 12:00 గంటలకు స్వామివారి రథోత్సవం12:30 గంటలకు మహా అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 7:00 గంటలకు పవళింపు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వార్షిక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త పాల్వాయి శ్రీనివాసరావు కోరారు

## క్రీడలలో ప్రతిభ తో ఉపాధి ఉద్యోగ అవకాశాలు



*హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్14, ప్రభాతవార్త :*

విద్యార్థులు క్రీడల్లో రాణించడం తో పాటు ప్రతిభ తో నేడు ఉద్యో గ ఉపాధి అవకాశాలు మెరుగుప రుచుకోవచ్చని హుజూర్ నగర్ సిఐ జి చరమంద రాజు అన్నా రు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల కబడ్డీ క్రీడా పోటీలను ఆయన నాయ కులు, అధికారులు, ఇతర వ్యాయామ ఉపా ధ్యాయులతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం మెరుగుపడుతుందని అన్నారు. జిల్లా ఎస్ జీ ఫ్ కార్యదర్శి ఎం కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొన డం వల్ల యువతకు విద్యార్థు లకు మంచి భవిష్యత్తు ఉంటుం దని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ క్రీడల్లో అండ ర్ 17 బాలుర విభాగంలో మొదటి బహుమతి నల్గొండ జిల్లా జట్టు, ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా జట్టు, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి నల్లగొండ జిల్లా జట్టు, ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా జట్టు గెలుపొందాయి. అండర్ 14 బాలుర కబడ్డీ పోటీలో ప్రథమ బహుమతి నల్గొండ జిల్లా జట్టు, ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా జట్టు గెలుచుకున్నాయి. బాలికల విభాగంలో ప్రథమ బహుమతి నల్గొండ జిల్లా జట్టు, సూర్యాపేట జిల్లా జట్టు ద్వితీయ బహు మతిని పొందాయి. ఈ క్రీడా పోటీ ల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను నల్లగొండ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. నల్లగొండ జట్టుకు ఎంపికైన అండర్ 14 బాల బాలికల జట్లు ఈనెల 16 నుంచి 18 వరకు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొంటారని, అండర్ 17 క్రీడా పోటీలు త్వర లో జరిగే పోటీలలో తేదీ స్థలం ఖరారు కాగానే పాల్గొంటారని తెలిపారు. నిర్వాహకులు తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు షేక్ జానీ మండల విద్యాధికారి సైదా నా యక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి వాలీబాల్ జాతీయ క్రీడాకారులు సుధాకర్ రెడ్డి పోతురాజు రమేష్ తెలం గాణ కబడ్డీ అసోసియేషన్ క్రమ శిక్షణ సంఘం చైర్మన్ వెంకటర త్నం. ఎస్.జి.ఎఫ్ ఇంచార్జ్ దేవి శెట్టి.రవి, మైసయ్య గౌడ్, సుధీర్ రెడ్డి,జనార్దన్ రెడ్డి, బ్రహ్మ రెడ్డి, ఉస్మాన్ షేక్, నరేష్, ప్రదీప్ కుమార్, రవీందర్ రెడ్డి, అయిత గాని శ్రీనివాస్, విగ్నేశ్వర చారి, రంగారావు, సునీల్ కుమా ర్, వెంకటేశ్వ రరావు, అంబేద్కర్, నాగేశ్వర రావు, లక్ష్మీ మ్మ రాజ్యం, పార్వతి, సమత, సునీత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి మ్మ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ మ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీ హనుమాన్ చాలీషా పారాయణములు



*మేళ్ళచెర్వు అక్టోబర్ 14 ప్రభాత వా*

స్థానిక శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయములో ప్రియానగర్ శ్రీ కోదండరామాలయంలో స్వామివారి జన్మనక్షత్రంమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా మంగళవారం శ్రీ హనుమాన్ చాలీష పారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, అన్న ప్రసాద వితరణ, దైవనామస్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు, ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ గోదా, భూనీళ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీనగర్ కాలనిలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పునర్వసు నక్షత్ర పూజ కార్యక్రమాలు సహస్ర నామ అర్చనలు, అభిషేకములు, అనేక ఆరాధనలు గుడి సేవలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజ కుమార్, సుదర్శనం, ప్రసాద చార్యులు, మోహన కృష్ణమా చార్యులు నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్కుమారాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వేదమంత్రాలతో పంచామృతాభిషేకాలు

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం శ్రీరాముడి జన్మనక్షత్రం పునర్వసు నక్షత్ర సందర్భంగా వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా భక్తిశ్రద్ధలతో పంచామృత విశేషాభిషేకాలతో శ్రీరామ జపంతో పరవశించిపోయారు,ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో మొదట ఆలయ ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనం స్వామివారికి అర్చన ఆవు పాలు ఆవు నెయ్యి తేనే పంచదార వివిధ రకాల పండ్ల రసాలతో గంధము పసుపు ముద్దలు తదితరాలతో అభిషేకాలు నీరాజనమంత్రపుష్పం పుష్పార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్ధంగా చేశారు, ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ పూజా కార్యక్రమాల్లో భువనగిరి అంజయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,తాటికొండ సత్యనారాయణ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మా శెట్టి సైదయ్య, జెట్టి వెంకటేశ్వర్లు, భరత్, కుంకు శ్రీనివాసరావు, సుధాకర్ రెడ్డి, పోతుగంటి సత్యనారాయణ, కాంపెల్లి నారాయణరెడ్డి, రాచకొండ రామారావు, ఎం శ్రీనివాస చారి, కట్టమూరి మధు, కొణతం విజయలక్ష్మి, పొనుగోటి శోభ, పులిజాల రంగనాయకమ్మ, వనజ రెడ్డి,కట్టా జ్యోతి, రాచకొండ పద్మ, పార్వతి,మా శెట్టి నాగలక్షి మ్మ, చింతకుంట్ల లక్షి మ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కి దగ్ధమైన గృహం

*నేరేడుచర్ల అక్టోబర్ 14 ప్రభాతవా*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డ్ రామాపురంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురై శ్రీరాములు వెంకటేష్ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది, స్థానికల వివరాల ప్రకారం వ్యవసాయ కూలీ చేసుకుంటున్న వెంకటేష్ అతని భార్య గృహంలో లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూటివ్ కి గురై గృహంలోని వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమైనట్లు సుమారు, 1.50 లక్షల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిపారు, ఇల్లు పూర్తిగా దగ్ధమై నిరాశ్రయుడైన వెంకటేష్ కు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు, దగ్ధమైన గృహాన్నిఆర్ఐ నరసయ్య పరిశీలించి పంచనామా చేశారు,

## నేరాలు అరికట్టడంలో సీసీ కెమెరాలు దోహదం : సిఐ మాదాసు శంకర్ గౌడ్



**రాజాపేట,అక్టోబర్14,ప్రభాతవార్త:** మత్తుపదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అనుమానితుల వివరాలు వెంటనే పోలీసులకు తెలపాలని,సీసీ కెమెరాల ఏర్పాటుతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయని యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్‌గౌడ్ అన్నారు.రాజాపేట పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్‌కుమార్, రూరల్ సీఐ, సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి రాజపేట ప్రజలతో మాట్లాడారు.పలుఅంశాలపై అవగాహన కల్పించారు.గ్రామపరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ,గ్రామాల పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆస్తి నేరాలను అరికట్టడంలో,నేరస్థులను గుర్తించడంలో పోలీసుశాఖ కు ఎంతో మద్దతు లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా, ప్రాంతంలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగం గురించి ప్రజలకు వివరించారు.ముఖ్యంగా యువత మత్తుపదార్థాలకు బానిసవడం సమాజానికి తీవ్రప్రమాదమని హెచ్చరించారు.యువత భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం విస్తరిస్తున్న సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని,అనుమానాస్పద లింకులు,కాల్స్ లేదా సందేశాలకు స్పందించకూడదని ప్రజలకు సూచించారు.

## నూతన బస్సు సర్వీసు ప్రారంభం

- ప్రభుత్వవిప్ బీర్లకు కృతజ్ఞతలు చెప్పిన విద్యార్థులు,ప్రయాణికులు

**రాజాపేట, అక్టోబర్14, ప్రభాతవార్త:**



రాజపేట నుండి ఆలేరుకు యాదగిరిగుట్ట డిపోకు చెందిన నూతన బస్ సర్వీసు మంగళవారం ప్రారంభం కాగా రాజాపేటలో ప్రయాణికులు కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా బస్సు మంజూరి చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్యకు ప్రయాణికు లు కృతజ్ఞతలు చెప్పారు.డిఎం కు కృతజ్ఞతలు తెలుపుచూ డ్రైవర్ కండక్టర్లను సత్కరించారు. బస్సుకు వచ్చిన తోరణాలు,పూల మాలలు కట్టి కొబ్బరికాయలు కొట్టి స్వాగతం పలికారు.మిఠాయి పంపిణీ చేశారు.రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్,నమిల కేదారిగౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు నాగారం రేణుక, గుర్రం శ్రవణ్ కుమార్,మేడిశెట్టి సురేందర్,పుల్లంగారి పోచయ్య,రావుల హరిబాబు,భారత్ ఫోటో స్టూడియో సిద్దు,రేగొండ శ్యామ్,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రయాణికులు ప్రజలు తదితరులున్నారు.రాజపేట మండలంలోని పలు గ్రామాల ప్రజలు నూతన బస్సుసర్వీస్ కు ఘనంగా స్వాగతం పలికారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## రక్షణ పై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలి

**ఆలేరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త:**



రక్షణ పై మహిళలు అవగాహనను పెంపొందించుకోవాలని ఎస్సై ఖలీల్ అహ్మద్ అన్నారు.మంగళవారం ఆలేరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్బంధ కార్మికులుబాల్యవివాహాలు,బాలబాలికలపై లైంగిక వేధింపులు, సైబర్ మోసాలు,మత్తు పదార్థాల వాడకం,రోడ్డు భద్రత,మహిళా రక్షణకు టి.సేఫ్‌యాప్ ఉపయోగం,కొత్తన్యాయ సంహితలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సైబర్ బెదిరింపులు లేదా మోసాలకు గురైతే డయల్-1930, మహిళా సహాయానికి 1091 / 181, పిల్లల సహాయానికి 1098 / 112, అత్యవసర సేవల కోసం డయల్-100 ఉపయోగించాలని సూచించారు. ఇకపై ఈ అన్ని అత్యవసర సేవలకు ఒక్కటే నంబర్ - 112 ద్వారా వేగంగా స్పందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా ఏఎస్‌ఐ మీనా కుమారి, కానిస్టేబుల్ భాను ప్రసాద్,ఎస్ పి ఓ అరుణ, ఆలేరు ఎస్ ఐ వినయ్, పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18 న బీసీ బంద్ ను విజయవంతం చేయాలి

- బీసీ సేన జాతీయ కార్యదర్శి నరాల. రుక్మారావు

**మునగాల, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



ఈనెల 18న నిర్వహించే బీసీ ఉంది బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సేన జాతీయ కార్యదర్శి నరాల రుక్మరావు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహించు తలపెట్టిన బంద్ ను విజయ వంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. జనాభాలో 50 పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అన్ని పార్టీలు బీసీలను బలపరిచి రాజ్యాధికారం దిశగా నడిపించాలి కోరారు.దీనిలో భాగంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలను తదితర రంగాలను బంద్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బడేటి సత్యం,మాచర్ల కోటయ్య,బుర్రి హరి బాబు, అక్కెనపల్లి ఉపేందర్,సతీష్,నరేష్,నవీన్‌తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**

ఈనెల 15 నుండి నవంబర్ 15 వరకు నెల రోజులపాటు మండలంలో ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు ఈ మేరకు గ్రామాల్లో పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు నడిగూడెం పశువైద్యాధికారి బి. అఖిల తెలిపారు. ఈనెల 15 నుండి 18 వరకు బృందావనపురం, సిరిపురం, తెల్లబెల్లి గ్రామాలలో, 21 నుండి 25 వరకు వేణుగోపాలపురం, వల్లపురం, తెల్లబెల్లి గ్రామాలలో 27 నుండి 31 వరకు నడిగూడెం, నారాయణపురం, రత్నవరం గ్రామాలలో నవంబర్ 1 నుండి 5 వరకు రామాపురం, కాగిత రామచంద్రపురం, రత్నవరం గ్రామాలలో, నవంబర్ 6 నుండి 10 వరకు చాకిరాల, కరివిరాల, ఈకే పేట, నవంబర్ 11 నుండి 15 వరకు శ్రీరంగాపురం, కేశవాపురం, ఈకే పేట గ్రామాలలో పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశు వైద్య సిబ్బంది ఆయా గ్రామాలలో రైతుల గృహాల వద్దనే పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సంఘాన్ని ఎదుర్కొనలేక అవాస్తవాలు ప్రచారం

**పి ఆర్ టీ యు టీ ఎస్ మండల శాఖ**

**ప్రభాతవార్త తిరుమలగిరి సాగర్ అక్టోబర్ 14:** మంగళవారం మండల కేంద్రం లోని ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించినా. సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మొక్క పరశురాం, కూన్ రెడ్డి సైదిరెడ్డి మాట్లాడారు. పిఆర్‌టీయు సంఘాన్ని ఎదుర్కొనలేక యుటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎరనాగుల సైదులు అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు. మండల కేంద్రంలో పదోన్నతుల తర్వాత ఉపాధ్యాయులను సర్దుబాటు చెయ్యాలని నిర్ణయించుకొని మండల విద్యాధికారి ప్రత్యేకంగా దృష్టి సారించి పేద మధ్య తరగతి మరియు మారుమూల ప్రాంతం విద్యార్థులకు కూడా విద్యను అందించాలనే లక్ష్యంతో సంఘం పనిచేస్తుంటే విద్యా వ్యవస్థ ను బ్రష్టు పట్టించాలని పనిచేస్తున్నారు.మూతపడిన పాఠశాలను సైతం తెరిపించి అక్కడ ఉపాధ్యాయుల ఏర్పాటు చేయడంతో సంఘం ఉపాధ్యా యులు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తీవ్రంగా కృషిచేశారు.ఆ తరువాత కలెక్టర్ ఆర్డర్,ఎంపీపీఎస్ తిరుమలగిరి మండల కేంద్రంలో, తల్లిదండ్రులుఎపిపిసి అభిప్రాయం మేరకు ఫ్రీ ప్రైమరీ ఏర్పాటు కారణంగా పని చేస్తున్న మా సంఘ బాధ్యుడి పై ఎలాంటి ఎలాంటిఆధారాలు లేకుండా ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు.పి ఆర్ టీ యు టీ ఎస్ తిరుమలగిరి సాగర్ మండల శాఖ తరపున హెచ్చరిస్తున్నాం అన్నారు.




## క్షేత్రపాలకుడికి నాగవల్లి దళాలతో పూజ

**యాదగిరిగుట్ట,అక్టోబర్ 14,ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి పుణ్యక్షేత్రంలో మంగళవారం క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయస్వామి వారికి విశేషపూజలు జరిగాయి. నిత్యారాధనలతో పాటు క్షేత్రపాల కుడైన ఆంజనేయస్వామిని కొలుస్తూ నాగవల్లి దళాలతో పూజాపర్వాలను శాస్త్రోక్తంగా నిర్వ హించారు.యాదగిరిగుట్ట పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజను ఘనంగా నిర్వహించారు.హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు.ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటిపండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈపూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

## పత్తిని విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలి

**ఆలేరు,అక్టోబర్ 1 ప్రభాతవార్త:**



పత్తిని పండించిన రైతులు తమ పంటను విక్రయించేందుకు తప్పకుండా స్లాట్ బుక్ చేసుకోవాలని ఆలేరు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పట్టణ కేంద్రం లో విలేకరి తో ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.వెబుతూ నిబంధనల ప్రకారం పత్తి నాణ్యత ఉండాలని,ఆధార్‌కార్డు, పట్టా పాసు పుస్తకం, బ్యాంకు పాసుపుస్తకం ద్వారా ఏఈఓ ల వద్ద ఆన్లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని,కోరారు. నిర్ణయించిన తేదీ, ఎంపిక చేసుకున్న మిల్లులోనే రైతు తాము పండించిన పత్తి పంటను విక్రయించాలని ఏవో చెప్పారు.

## కుష్టు వ్యాధి పై అవగాహన సదస్సు

**తుర్కపల్లి ,అక్టోబర్ 14, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భువనగిరి జిల్లా లేప్రోసి న్యూక్లియర్ టీం మంగళవారం విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా టిపిఎమ్ఓ రాములు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు కుష్టివ్యాధి లక్షణాలు వ్యాధిని గుర్తించడం చికిత్స గురించి విపులంగా వివరించి అవగాహన కల్పించారు.కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి ఏం డి టి మల్టీ డ్రగ్ తెరపి ద్వారా చికిత్స ప్రభుత్వం పిఎస్సీల ద్వారా ఉచితంగా అంద జేయబడుతుందని అన్నారు. పొగాకు రహిత అవగాహన కార్యక్రమాన్ని కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్,పి అనిత,ఏ రమేష్ నాయక్, పిహెచ్ సిహెచ్ఓ రాజయ్య, రాజపేట సిహెచ్ఓ, ఎం పి హెచ్ ఏ ఎస్ సునీల్ కుమార్,జానీ పాషా, ఎంపీహెచ్ఏ సుహాసిని,ఆశా వర్కర్లు వరమ్మ, వరలక్ష్మి కవిత, జయమ్మ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 14:**

బుధవారం 132 / 33రేజు హాలియా సబ్స్టేషన్స్ నందు బస్ మెంటనన్స్ జరుగుతునదున 33 / 11రేజు హాలియా మరియు యాచారం సబ్ స్టేషన్ల పరిదిలోని అన్ని గ్రామాలకు రేపు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని హాలియా విద్యుత్ ఏ ఈ ధనరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గృహ, వాణిజ్య, అగ్రికల్చర్ మరియు ఇండస్ట్రియల్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించగలరని కోరారు.

# శ్రీరాంసాగర్ రెండో దశ కాల్వ పేరు భీమ్ రెడ్డి నరసింహ రెడ్డి పేరు పెట్టాలి

*నూతనకల్.. అక్టోబర్ 14 ప్రభాతవార్త.*

.శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టి తుంగతుర్తి సూర్యాపేట ప్రాంతాలకు నీరు అందిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలమై రైతులు సంతోషంతో వ్యవసాయాన్ని కొనసాగిస్తారని స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి తాను ఎంపీగా ఉన్న సందర్భంలో అనేకసార్లు పార్లమెంటులో తన వాయిస్ ని వినిపించడం జరిగింది.అదే కాకుండా వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగిందిసిపిఎం పార్టీకి, తుంగతుర్తి ప్రాంతంలో ఉన్న వామపక్షాలకు దామోదర్ రెడ్డి మీద కానీ,వారి కుటుంబ పై గానీ ఎలాంటి వ్యతిరేకత లేదని ఈరోజు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎలాంటి గౌరవం ఇచ్చిన సిపిఎం పార్టీ వ్యతిరేకించదని తెలిపారు. ఈరోజు ఎస్సారెస్పీ ఫేస్ 2 ను ఆర్డిఆర్ గా నామకరణ చేయడం సమంజసం కాదని వారు అన్నారు.ఇప్పటికైనా



ప్రభుత్వం మహనీయుల త్యాగాలను అవమానపరచకూడదని అన్నారు.దామోదర్ రెడ్డి సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ రుద్రమ చెరువును రిజర్వాయర్ చేసి దాని పేరు ఆర్ డి ఆర్ గా పెడితే మేము సంతోష పడతామని వామపక్షాలుగా డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై నిరసన తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి,జటంగి లింగయ్య,కూసు వెంకన్న,పులుసు జనార్దన్, మున్నా లింగయ్య,కూసు రామచంద్రు,బొజ్జ మల్లయ్య, సామ వెంకట్ రెడ్డి,తోట్ల శేఖర్, తోట్ల హరీష్,బాణాల విజయ్, కృష్ణ రెడ్డి,జటంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డుల పంపిణీ

*.నూతనకల్.. అక్టోబర్ 14 ప్రభాతవార్త..*

తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను మంగళవారం ఇంటింటికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,కాంగ్రెస్ నాయకులను రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలదీసి అడిగే సమయం ఆసన్నమైందని ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు చూడి లింగారెడ్డి, గాడుదుల రజిత లింగరాజు యాదవ్,జక్కి



పరమేష్,కప్పలరామ్మూర్తి,వస్త్రంనాయక్,వెంకన్న, మధు,హనుమంత్,వెంకటేశ్వర్లు, మహేష్,విద్యాసాగర్, విజయకుమార్,నాగునాయక్, వీరుయాదవ్,లింగయ్య,శ్రీశైలం, సత్యనారాయణ రెడ్డి,యాదగిరి, సతీష్,మల్లయ్య,కోటేష్,రవి, గణేష్,అశోక్ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం అభిప్రాయ సేకరణ

*తుంగతుర్తి . అక్టోబర్ 14. ప్రభాత వార్త.*

పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే వారికే సూర్యాపేట జిల్లా అధ్యక్షుడి నియామకం ఉంటుందని సృజన అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టిందనిఏఐసిసి పరిశీలకుడు శరరత్ రౌత్ తెలిపారు. మంగళవారం తుంగతుర్తి లోని ధనలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో మొదటగా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల రెండు నిమిషాలు మోనం పాటించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పారదర్శకంగా ప్రజాస్వామ్య యుతంగా డిసిసి అధ్యక్షుడిని ఎంపిక చేస్తామన్నారు. దేశంలో మొదటగా గుజరాత్ లో పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయలను సేకరించి డిసిసి అధ్యక్షా ఎంపిక చేసినట్లు తెలిపారు .అనంతరం మధ్యప్రదేశ్ ,ఉత్తరాఖండ్, పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్ ,రాష్ట్రాల్లో నేడు తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. డిసిసి అధ్యక్షుడి ఎంపిక కోసం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో తాను పర్యటిస్తానని అందరి అభిప్రాయాలు తెలుసుకొని డిసిసి అధ్యక్షుడిని ఎంపికలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు అలాగే ఓబీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ,మహిళల నుంచి ఆరు పేర్లు ఏఐసీసీకి పంపిస్తామని వారిలో ఒకరిని డిసిసి అధ్యక్షుడిగా ఏఐసిసి ఎంపిక చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కాంగ్రెస్ పార్టీలో నీ శ్రేణులకు ఉత్సాహం కల్పించడానికి రాష్ట్ర




కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కొత్త కొత్త కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా తమ అభిప్రాయాలను తెలియజేయ వచ్చునని అన్నారు.పార్టీలో కష్టపడి పని చేసిన వ్యక్తికి తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం కార్యకర్తల నుండి నాయకుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు.ఈ సమావేశంలో పిసిసి అబ్జర్వర్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి, డిసిసి అధ్యక్షుడు చెవిటివెంకన్న యాదవ్, జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాపీసీసీ అధికార ప్రతినిధి అన్నే పర్తి జ్ఞాన సుందర్, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,రాష్ట్ర నాయకులు తండు శ్రీనివాస్ యాదవ్, యోగానంద చార్యులు, పాలకుర్తి రాజయ్య, దొంగరి గోవర్ధన్,ఆకుల బుచ్చిబాబు, పిసిసి, డిసిసి కార్యవర్గ సభ్యులు,9 మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, సంవిధాన్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# మాజీ మంత్రి ర్నా రెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల ఏఐసిసి అబ్జర్వర్ నివాళులు

*తుంగతుర్తి . అక్టోబర్ 14. ప్రభాతవార్త.*

దివంగత నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి చాలా బాధాకరమని ఏఐసిసి పరిశీలకులు సారత్ రౌతు అన్నారు మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని దివంగత నేత మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దామోదర్ రెడ్డి కుమారుడైన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డినీ పరామర్శించి ధైర్యం చెప్పారు . ఆయనతోపాటు రైతు కమిషన్ సభ్యులు,సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ. మాజీ ఎంపీటీసీ మాన్సి ంగ్. మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్. కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా నాఖాబంది ఎస్సై కాస్తాల గోపికృష్ణ



*పెన్ పహాడ్,అక్టోబర్ 14 (ప్రభాతవార్త)*

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశానుసారం జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలను, సరిహద్దులను మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అష్టదిగ్బంధనం చేసి పగడ్బందీగా పోలీసు నాఖాబంది నిర్వహించినట్లు ఎస్సై కాస్తల గోపికృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా చేసేవారి కదలికలు, అంతర్ రాష్ట్ర, అంతర్జిల్లా నేరస్తుల కదలికలను గుర్తించి నివారించడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు.దీనిలో భాగంగా మండల పరిధిలోని మాచారం వద్ద చెకింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ నాఖానంది కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# శారీరక శ్రమ లేకపోవడం వల్ల గుండెపోటు వస్తుంది

*నాగారం అక్టోబర్ 14 ప్రభాతవార్త.*

శారీరక శ్రమ లేకపోవడం వలన గుండెపోటు వస్తుందని డాక్టర్ బొమ్మగాని హర్షవర్ధన్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో గుండె ఊపిరితిత్తుల పునర్జీవం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇప్పుడు తరచుగా




సంభవించే మరణాలలో ఎక్కువ గుండెపోటు వలన కలుగుతున్నాయని ఈ గుండెపోటు సమస్యలు ఉన్నవారిని గుండె ఊపిరితిత్తుల పునర్జీవం ద్వారా బ్రతికించవచ్చునని సూచించారు ఆహారపు అలవాట్లు వ్యాయామం సరిగా చేయకపోవడం వలన గుండెపోటు సమస్యలు ఎక్కువగా ఉద్భవిస్తాయని పేర్కొన్నారు విద్యార్థులు తమ తల్లిదండ్రులతో వ్యాయామం శారీరక శ్రమ చేయాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు సామాజిక ఆరోగ్య అధికారి బిచ్చు నాయక్ పీహెచ్ఎన్ఓ అరుణ కుమారి లక్షీ ్మబాయి ఉపాధ్యాయులు నాగరాజు సోమ సుందర్ నరేష్ సుమా రాణి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ పేజ్ 2 కు బి ఎన్ పేరు పెట్టాలి

*నాగారం అక్టోబర్ 14 ప్రభాత వార్త.*

ఎస్సారెస్పీ కాల్వ పేస్ 2 కు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో ఎస్సారెస్పీ కాల్వ పేస్ 2 కు ఆర్డిఆర్ పేరు పెడుతున్నట్లు ప్రకటించిన ప్రకటనను ఉపసంహరించుకొని మాజీ పార్లమెంట్ సభ్యుడు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని ఆయన డిమాండ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి శ్రీరామ్ సాగర్ కాల్వల ద్వారా గోదారి జలాలు ఈ ప్రాంతానికి తీసుకురావడానికి ఎనలేని కృషి చేశారని కావున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మొల్కపురి మహేందర్ నిర్మల మారయ్య కండే బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక

*నాగారం అక్టోబర్ 14 ప్రభాతవార్త.*

నేడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మండల పరిధిలోని వర్ధమాన కోట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి విచ్చేయుచున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ మండల ఏపిఎం వెంకన్న వేరువేరుగా ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని పార్టీ కార్యకర్తలు రైతులు ప్రజలకు ఇరువురు వేరువేరుగా ప్రకటనలో తెలిపారు

# విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

*నూతనకల్.. అక్టోబర్ 14 ప్రభాత వార్త.*



.విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డి ఎం హెచ్ ఓ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించి అనంతరం రికార్డ్స్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన వైద్య సదుపాయాలను సిబ్బంది అందించాలని,సిబ్బంది సమయపాలన పాటించినప్పుడే ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరియైన ఆరోగ్య సేవలు అందించబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లిఖిత్, సిహెచ్ఓ చరణ్ నాయక్, హెచ్ ఎస్ చిన్ని, హెచ్ఎస్ ప్రియాంక, ఎన్ ఎస్ఓ శిరీష, ఎం ఎల్ హెచ్ పి లు దీపిక,మనీషా,సుమాంజలి, ఫార్మసిస్ట్ అనూహ్య, ఎల్ టి ఉషారాణి, హెచ్ ఏ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం

*సూర్యాపేట టౌన్ , అక్టోబర్ 14, ప్రభాతవార్త:*

శ్రీరామ్ సాగర్ రెండవ దశ కు మాజీ పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని, మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును ఇతర దేనికి పెట్టిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయని, ఆ పోరాటంలో మిర్యాలగూడ మాజీ పార్లమెంటు సభ్యుడిగా కమ్యూనిస్టు నాయకుడుగా ఉన్న భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రాజెక్టు సాధన కోసం విశేష కృషి చేశారని అన్నారు. అధికారం ఉన్నదని నెపంతో కమ్యూనిస్టుల పోరాటాన్ని భీమ్ రెడ్డి నరసింహారెడ్డి త్యాగాన్ని విస్మరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఆలోచన గుర్తించకుండా ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అర్థం చేసుకోకుండ ఏకపక్షంగా శ్రీరామ్ సాగర్ రెండవ దశకు మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం, వామపక్షాలు దశాబ్దాలుగా పోరాటం చేశాయన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు పై పోరాడి ఒప్పించి మెప్పించి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ప్రగతి నగర్ వద్ద శంకుస్థాపన చేయించారని అన్నారు. తాను చనిపోయేంతవరకు గోదావరి జలాలు తాగుతానని పదే పదే బిఎన్ చెప్పేవాడన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో పార్లమెంటులో, బయట అనేక ప్రజా



పోరాటాలు దశాబ్దాల పాటు నిర్వహించామన్నారు.. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరును జిల్లాలో దేనికి పెట్టిన తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. అలా కాకుండా ఎంతో పోరాట చరిత్ర కలిగిన శ్రీరాంసాగర్ రెండవ దశకు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడాన్ని జిల్లా ప్రజానికం వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ విషయమై పునర్ ఆలోచన చేసి ఇతర దేనికైనా మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడితే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, జె.నరసింహారావు, మద్దెల జ్యోతి, ప్రజా సంఘాల నాయకులు ఎం రాంబాబు, మడ్డి అంజిబాబు,షేక్ జహంగీర్, చిన్నపంగా నరసయ్య, కాసాని కిషోర్, ఉప్పుల రమేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆఫీసుల్లో టాయిలెట్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలి

*సూర్యాపేట టౌన్, అక్టోబర్14, ప్రభాతవార్త:*

రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ ఆఫీసులు ముఖ్యంగా మండల రెవెన్యూ ఆఫీసుల్లో మహిళలకు టాయిలెట్స్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యుఆధ్వర్యంలో సూర్యాపేట ఆర్డిఓ వేణుగోపాలరావు గారికి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పిఒడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేట రెవిన్యూ పరిధిలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో చాలా చోట్ల ముఖ్యంగా మండల రెవెన్యూ ఆఫీసుల్లో టాయిలెట్స్, వాష్ రూమ్స్ లేవని దీనివల్ల ఆఫీసులకు వచ్చి మహిళలు గంటల తరబడి అక్కడే ఉండటంవల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రభుత్వ ఆఫీసుల్లోనే మహిళలకు కావలసిన అత్యవసరమైన టాయిలెట్స్ వాష్రూమ్స్ లేకపోవడం



విచారకరమని అన్నారు మహిళల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన ఎమ్మార్వో ఆఫీసులతోపాటు ప్రభుత్వ ఆఫీసుల్లో టాయిలెట్స్ ను వాష్ రూమ్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మరోసారి చంద్రకళ ఉపాధ్యక్షులు సూరం రేణుక జిల్లా నాయకులు ఐతరాజు పద్మ పాల్గొన్నారు

# దివీస్ ఆధ్వర్యంలో రూ.70 లక్షల విలువైన బుక్స్, బ్యాగులు పంపిణి

*చౌటుప్పల్, అక్టోబర్ 14 ప్రభాతవా*

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న 60 ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం చౌటుప్పల్ ఉన్నత పాఠశాలలో దివిస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ. 70.18 లక్షల విలువైన నోట్ బుక్స్, బ్యాగులను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్ రామ్ రెడ్డి, ఎంఈఓ గురువారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోసం, విద్య అభివృద్ధి కోసం దివీస్ పరిశ్రమ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని, పాఠశాలలకు, తమ కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. కాగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం పౌష్టిక




ఆహారమును సక్రమంగా అందివ్వడం లేదని, దివిస్ యాజమాన్యం గతంలో విద్యార్థులకు పంపిణీ చేసిన విధంగా హార్లిక్స్ లు కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివిస్ లైజాన్ ఆఫీసర్ బి కిషోర్ కుమార్, బి గోపి, ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్




# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ళు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

:రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వారు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి మంగళవారం ప్రారంభించారు. ధాన్యం బస్తాలను కాంటపై తూకం వేశారు. కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షి ంచి, రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ఏ గ్రేడ్ కు రూ.2389, బీగ్రేడ్ కు రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ధాన్యంలో తేమ శాతం 17కు మించకూడదని, చెత్తా, తాలు, చెదారం లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి తేవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడ సౌకర్యాలు కల్పించడంతో పాటు కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ధాన్యాన్ని విక్రయించిన రైతులకు కొనుగోలు కేంద్రాలలోని గోనెసంచులకు ప్రత్యేక నెంబర్లను వేయాలని సిబ్బందికి సూచించామని, తద్వారా రైతుల విక్రయించిన ధాన్యం మిల్లులో దిగుమతి జరిగే సమయంలో ఇబ్బందులు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులు సాగుచేసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా సకాలంలో డబ్బులు ఖాతాలో జమ అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను మధ్యవర్తులకు అమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని పలువురు విన్నవించిగా అర్హులైన వారికి రెండో విడతలో మంజూరు చేస్తామని, అర్హులను గుర్తించి వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పెద్దకాపర్తిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఇటీవల ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం నాణ్యతపై అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, సరిపడా టార్పాలిన్లు ఇవ్వాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీసీఎస్ వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జయలక్ష్మి మ్మ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, సింగిల్విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, సింగిల్విండో డైరెక్టర్లు పిశాటి భీష్మారెడ్డి, గంగాపురం భాస్కర్, ఎదుళ్ల అజిత్ రెడ్డి, సీఈఓ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, నీలకంఠం లింగస్వామి, నాయకులు అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్ యాదవ్, ఆవుల రమేష్, వలిగొండ సుందర్, మామిడి నగేష్, టేకుల అంజిరెడ్డి, యాకారి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*బీబీనగర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయాని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంకి వచ్చిన దరఖాస్తుదారులను ఎందుకు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. జనన, మరణాల, ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెంటనే జారీ చేయాలని అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వేగంగా పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామా పరిష్కారానికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ భూముల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

**మండల సర్వేయర్ కు మెమో జారీ..**


బీబీనగర్ మండల సర్వేయర్ కు జిల్లా కలెక్టర్ హనుమంతరావు మెమోను జారీ చేశారు. మండలంలో సర్వే కోసం దరఖాస్తులు ఎక్కువగా ఉండటం, సర్వే చేయడానికి ఎక్కువ సమయం తీసుకోవడం, సర్వే చేసిన వాటిలో ఎక్కువ రిజెక్ట్ చేయడం వంటివి తన దృష్టికి రావడంతో మేము జారీ చేయమని అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్....**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన భూషణ్ అభియాన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మించాలని ఉద్దేశంతో పోషణ మాసం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవడం, రోజు యోగ, ధ్యానం చేయడం వల్ల ప్రసవాలు సులభంగా జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. దానివల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి అంగన్వాడి సెంటర్ కి రోజు గర్భిణీ స్త్రీలు వచ్చి సెంటర్లో ఇచ్చే బలమైన ఆహారం తీసుకోవాలని అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత కూడా పిల్లలకు ఇచ్చే బలామృతం తినిపించడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి అంగన్వాడి సెంటర్లలో కనీసం 20 మంది పిల్లలు ఉండేలా చూడాలి అన్నారు. అంగన్వాడి సెంటర్ పరిధిలో ఉండే ప్రతి చిన్నారి మన అంగన్వాడీ లోకి వచ్చేలా చూడాలన్నారు.

**ఎల్హెచ్పికి షోకజ్ నోటి జారీ...**

మండలంలోని కోడూరు గ్రామంలో గల పల్లె దవాఖాన ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా తనకి చేశారు. పల్లె దావఖాన కు తాళం వేసి ఉండడంతో ఎం ఎల్ ఎహెచ్ పి కి జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు.



## నాకబంది తనిఖీలను పరిశీలించినఎస్పీ

.సూర్యాపేట, అక్టోబర్ 14, (ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, పాత నేరస్తుల కదలికలు, అంతర్రాష్ట్ర అంతర్ జిల్లా ముఠాల కదలికలు, అనుమానితుల కదలికలు నిర్మూలించడంలో భాగంగా మరియు జిల్లా ప్రజలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించడం ఉద్దేశంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా అష్టదిగ్బంధనం చేసి ఏకకాలంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 23 ప్రాంతాలలో పోలీసు నాఖాభంది నిర్వహిస్తున్నామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. జిల్లా కేంద్రం ఖమ్మం రోడ్డు అమ్మ గార్డెన్ వద్ద నిర్వహించిన నాకబంది తనిఖీలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినాము. దీనిలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులని క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరుగుతుంది. జిల్లాలోకి ఎవరైనా అసాంఘిక వ్యక్తులు ప్రవేశించకుండా పటిష్టంగా తనిఖీలు చేశామన్నారు, అలాగే అక్రమ రవాణా పశువుల అక్రమ రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ



రవాణా, ఇసుక అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశాము, జిల్లాలోకి దొంగలు, దోపిడీ వ్యక్తులు ప్రవేశించకుండా ప్రతిష్టనిగా ఉంచాము అన్నారు. ఏకకాలంలో నిర్వహించిన ఈ తనిఖీలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. అలాగే అనుమానితులు ఉంటే ఫింగర్ ప్రింట్స్ డివైస్ స్కానర్లతో వారి యొక్క వేలిముద్రలను తనిఖీ చేసి వారిపై ఎలాంటి నేరాలు ఉన్నాయని తనకి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్ సిఐ వెంకటయ్య ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షునిగా పోటీలో ఉంటా

తుంగతుర్తి. అక్టోబర్ 14.(ప్రభాతవార్త.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షున్ని ఎంపిక చేయడానికి ఏఐసీసీ పరిశీల కుడి గా విచ్చేసిన శరత్ రావత్ నుతుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నేపర్తి జ్ఞాన సుందర్ మంగళవారంకలిశారు. ఈ సందర్భంగా శరత్ రావత్ అన్నేపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉంటున్నానని నా బయోడేటాను నేను పార్టీ కొరకు ప్రజల కొరకు చేసిన సేవా కార్యక్రమాలను ఏఐసిసి అబ్జర్వర్ శరత్ రావత్ గారికి అందజేశానని అన్నారు .ప్రజల కొరకు 1985 నుండి నిర్విరామంగా విశ్రాంతి లేకుండా పని చేస్తున్నాని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి సూర్యాపేట నుంచి కానీ తుంగతుర్తి నుంచి కానీ టికెట్ ఇవ్వకపోయినా నేను ఏనాడు బాధపడలేదని అన్నారు. నా సంకల్పం ఏమిటంటే ప్రజల కొరకు జీవిస్తున్నాను ,ప్రజల కొరకు పనిచేస్తున్నాను, అనే సంకల్పంతో జీవిస్తున్నాను అని తెలిపారు. నాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పార్టీ అధినేత నాయకత్వం ఎంపిక చేస్తే



పార్టీని బలోపేతం చేసి వచ్చే పార్లమెంటు ,శాసనసభ ఎన్నికలలో పార్టీని గెలిపించే దిశగా శ్రమిస్తానని తెలిపారు .అధిష్టానం తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని తెలిపారు.

## స్పందించిన జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్

వార్త కథనానికి స్పందన

పెన్ పహాడ్, అక్టోబర్ 14 ( ప్రభాతవార్త )



చికెన్ తిని అరుగురికి అస్వస్థత అనే వార్త కథనానికి స్పందించిన జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్. మండల కేంద్రంలోని వైన్ షాప్ కి సమీపంలో ఉన్న క్వాలిటీ చికెన్ సెంటర్ ని మంగళవారం సూర్యాపేట జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. క్వాలిటీ చికెన్ సెంటర్ దుకాణంలో పరిశుభ్రత పాటించడం లేదని వారిని మందలించి నోటీసులు జారీ చేశారు. 2000 రూపాయల జరిమానా విధించారు. విధించిన జరిమానాలను గ్రామపంచాయతీకి అందించడం జరిగింది. దుకాణానికి తప్పకుండా లైసెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. మరలా ఇది పునరావృతం అవుతే లక్ష రూపాయల పైన జరిమానా క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ కట్టోజు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా నాఖాబంది నిర్వహణ.

.నూతనకల్.. అక్టోబర్ 14 (ప్రభాతవార్త.



.సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశానుసారం జిల్లాలోకి వచ్చి పోయే అన్ని మార్గాలను, సరిహద్దులను మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అష్టదిగ్బంధనం చేసి పకడ్బందీగా పోలీసు నాఖాబంది నిర్వహించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా చేసేవారి కదలికలు, అంతర్ రాష్ట్ర, అంతర్జిల్లా నేరస్తుల కదలికలను గుర్తించి నివారించడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని బిక్కుమళ్ళ వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ నాఖానంది కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సరిహద్దులు అష్టదిగ్బంధం

మద్దిరాల/అక్టోబర్14:(ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ సుచన మేరకు ప్రజలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించడం లక్ష్యంగా విజిబుల్ పోలిసింగ్ ఉద్దేశంలో భాగంగా మంగళవారం నాడు మద్దిరాల మండల పరిధిలోని కుంటపల్లి గ్రామం వద్ద సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు జిల్లాలోకి వచ్చిపోయే అన్ని మార్గాలను సరిహద్దులను అష్టదిగ్బంధనం చేసి వాహనాలను తనిఖీ చేసి పోలీసు నాఖాభంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వీరన్న మాట్లాడుతూ నాఖాభంది ద్వారా అక్రమ రవాణా అనుమాన్యతుల కదలికలు రౌడీ సీటర్స్, గంజాయి రవాణా చేసే వారి కదలికలు అంతర్రాష్ట్ర దొంగల ముఠా కదలికలు గుర్తించి దొంగల ముఠా నివారించడం నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ శ్రీనివాసులచారి, పోలీస్ సిబ్బంది రాజేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చౌటుప్పల్ అక్టోబర్ 14 (ప్రభాతవార్త

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకుడు తంగెళ్ల వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మందోల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను స్థానిక బీజేపీ నాయకులు పరిశీలించారు, ఈ సందర్భంగా నష్టపోయిన రైతులతో మాట్లాడి వివరాల తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ అధ్యక్షుడు నెట్టు అంజయ్య, నాయకులు వరకాల జగదీష్ గౌడ్, యాట సత్తయ్య, పగిళ్ల అంజిరెడ్డి, రైతులు కాటం యాదయ్య, కాటం గోరయ్య, గంగాదేవి నరసింహా, కాటం స్వామి, మంద చంద్రశేఖర్ కొండ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

సూర్యాపేట, అక్టోబర్ 14, (ప్రభాతవార్త:




బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలోచదువుతున్న,విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత అధికారులునిరంతరం,పర్యవేక్షి ంచాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ, వృద్దులు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ సి, ఎస్ టి,మైనారిటీ సంక్షేమ , విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత సంక్షేమ శాఖల అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, వారి సంక్షేమం పట్ల సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బెస్ట్ అవైలబుల్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేస్తూ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఎస్ టి సంక్షేమ అధికారి శంకర్, ఎస్ సి సంక్షేమ అధికారి దయానంద రాణి, డి ఈ ఓ ఆశోక్ హాజరయ్యారు.

## మళ్లీ మారనున్న స్థానిక ఎన్నికల రిజర్వేషన్లుఆశావావులకు చుక్కెదురు

( పరకాల ప్రభాత వార్త )

స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు మళ్ళీ మారే అవకాశం కనిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించింది. ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల అధికారులు నామినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో నామినేషన్ ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు వలువురికి కలిసి రావడంతో పోటీకి సిద్ధమయ్యారు. కోర్టు విధించిన స్టేతో గ్రామాలలో ఎన్నికల సందడి తగ్గిపోయింది. అంతేకాకుండా ఆశావాహులకు చుక్కెదురైంది. మళ్లీ రిజర్వేషన్లను మార్చి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలో మళ్ళీ మారే అవకాశం కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లలో కొందరికి కలిసి రాకపోవడంతో మళ్లీ ప్రకటించే రిజర్వేషన్లలో తమకు అనుకూలంగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తమవుతున్నాయి.

## నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

తుంగతుర్తి . అక్టోబర్ 14. (ప్రభాత వార్త.

వివిధ గ్రామాలలో నేటి నుంచి నవంబర్ 14 వరకు పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వనున్నట్లు పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ తెలిపారు. ఈనెల 15 నుంచి 21 వరకు వెలుగు పల్లి, వెంపటి, 22 నుంచి 24 వరకు అన్నారం ,గొట్టిపర్తి, 25 నుంచి 29 వరకు సంగెం, రావులపల్లి,30 నుంచి 31 వరకు కొత్తగూడెం ,తూర్పు గూడెం, నవంబర్ 1 నుంచి 3 వరకు కరివిరాల ,మానాపురం, 4 నుంచి 6 వరకు తుంగతుర్తి, 7 నుంచి 8 వరకు కేశవపురం , మంచ్య తండా, సూర్య తండా, 10 నుంచి 12 వరకు గానుగబండ , బండరామారం గ్రామాల్లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆయనతోపాటు పశువైద్యాధికారి నరేష్, గోపాలమిత్ర శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## పోలీసు ఫ్లాగ్ డే కార్యక్రమాల్లో ప్రజలు యువత, విద్యార్థులు పాల్గొనాలి

సూర్యాపేట, అక్టోబర్14, (ప్రభాతవార్త:

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసులను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం పోలీస్,ఫ్లాక్,డే,జరుపుకుంటున్నాము అని జిల్లా ఎస్పి నరసింహ ఒక ప్రకటనలో తెలిపినారు. సమాజ రక్షణలో అమరులైన పోలీసులను స్మరిస్తూ ఈనెల 21వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. సినిమా దియేటర్స్ నందు పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుంది అని ఎస్పి పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు ఉంటాయి డ్రగ్స్ నివారణలో పోలీసు పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు, ఆ వివరాలకు 7013923377 ను సంప్రదించవచ్చు. పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయి మొదటి విభాగంలో హోంగార్డు నుండి ఏఎస్ఐ వరకు పని ప్రదేశంలో లింగ వివక్షత అంశంపై వ్యాసరచన పోటీ ఉంటుంది, రెండో విభాగము ఎస్సై ఆ పై స్థాయి అధికారి నేలస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం,అన్నారు.

## ప్రతి సబ్జెక్టు లో మార్కులు సాధించేలా సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

*.సూర్యాపేట, అక్టోబర్14, ప్రభాతవార్త*

:ప్రభుత్వ, రెసిడెన్సియల్ , కేజీబివి పాఠశాల కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి, పదవ తరగతి, ఇంటర్ లలో 70 శాతానికి పైగా ప్రతి సబ్జెక్టు లో మార్కులు సాధించేలా సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను, ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి హాల్ లో మంగళవారం సంక్షేమ అధికారులు, విద్యా శాఖ, కేజీబివి ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. రెసిడెన్సియల్ , కేజీబివి పాఠశాల కళాశాలలో ఇక నుండి ఆకస్మిక తనిఖీ చేపట్టినపుడు ఎవరైనా విధుల్లో లేకపోతే చర్యలు తీసుకోవటం జరుగుతుందని, సిబ్బంది సమయపాలన, పాటించాలని , సిబ్బంది, హాజరువివరాలు, విద్యార్థుల హాజరు వివరాలు ప్రతి రోజు నివేదిక ఇవ్వాలని సూచించారు. అధికారులు పాఠశాలలకు వచ్చే గ్రుడ్లు, పాలు, చికెన్, వంట సామాగ్రి సమయానికి చేరిందా లేదా తెలుసుకోవాలని, భోజనం ఎలా ఉంటుందో, పరిశీలించాలని, అలాగే కాంట్రాక్టర్ నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి కి ఆర్ బి ఎస్ కే వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ కార్డు తయారు చేసేలా చూడాలని స్పష్టం చేశారు. కేజీబివి లలో ఎక్కడైనా అవసరం ఉంటే త్రాగునీరు, టాయిలెట్స్, ట్యాప్స్, సీలింగ్ ప్యాన్స్, లైట్స్ లాంటి వాటికి మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకి మెరుగైన సౌకర్యాలు కల్పించి, ఆరోగ్యం బాగుండేలా చూసి, నాణ్యమైన భోజనం అందించి , వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు సాధించేలా




ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ఎస్ టి ఎస్ సి, బి సి, మైనార్టీ సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి, నరసింహారావు, శ్రీనివాస్ నాయక్,, డి డబ్ల్యు ఓ నరసింహారావు, డి ఈ ఓ అశోక్, జి సి డి ఓ పూలన్, టి జీ ఈ డబ్ల్యు ఐ సి డి ఈ రమేష్, డి సి ఓ లు, కేజీబివి ప్రత్యేక అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## మల్కాపురంలోనే టెక్స్ టైల్ పార్కును సందర్శించిన చేనేత జౌళి శాఖ

*చౌటుప్పల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కును మంగళవారం చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్వి రావు సందర్శించారు. ఈ పార్కులో ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్మకానికి ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్



వెదురుతో తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్, బ్లాక్, స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కే. కృష్ణమూర్తి తయారుచేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కండువాలను టిజిఎస్సీ ఇఓ ద్వారా తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. మరమగాలపై నేస్తున్న కండువాలను పరిశీలించారు. టెక్స్టైల్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీ ఐఐసీకి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం కే డి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐ ఐ హెచ్ టి సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారు కోప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా నాఖాబంది

*మోతె అక్టోబర్ 14 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశానుసారం మంగళవారం జిల్లా సరిహద్దు మామిళ్లగూడెం , కూడలి గ్రామాల వద్ద సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు అష్టదిగ్బంధనం చేసి పగడ్బందీగా పోలీసు నాఖాబంది నిర్వహించినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ రవాణా, అనుమానితుల కదలికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా చేసేవారి కదలికలు, అంతర్ రాష్ట్ర నేరస్తుల కదలికలను గుర్తించి నివారించడం, నేరాలను అదుపు చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో

**తిరుమలగిరి అశోక్**

*మిర్యాలగూడ. అక్టోబర్ 14 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఎదుట మంగళవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. బీసీలపై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటున్నారే తప్ప బీసీలకు రాజ్యాంగపరంగా దక్కాల్సిన రిజర్వేషన్లు ఇచ్చేందుకు ఏ రాజకీయ పార్టీ ముందుకు రాకపోవడం సరైంది కాదన్నారు. బీసీలకు మద్దతుగా ప్రతి రాజకీయ పార్టీ ఉద్యమానికి సిద్ధం కాకపోతే ప్రతి రాజకీయ పార్టీ కార్యాలయం ఎదుట బీసీలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ప్రతి రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీలు కుల సంఘాలు ఉద్యమానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో.. పోలగాని వెంకటేష్, నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, వీరస్వామి, శంకర్, శ్యామ్, సురేష్, ఉపేందర్, నవీన్, సిద్ధంరాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి

*బీబీనగర్ అక్టోబర్ 14 ప్రభాతవార్త:*




జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సామూహిక శ్రీమంతాలు, పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రిగా విచ్చేసి మాట్లాడుతూ నార్మల్ డెలివరీ, చిన్న పిల్లల ఎదుగుదల, పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభ, ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, ఇడిపి ఓ ఆగంటి శైలజ, మండల వైద్యాధికారి మోనిక, ఏ సి డి పి ఓ యామిని, సూపర్వైజర్ లలిత, కరుణ, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## రైజింగ్ విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంత రావు..**

*.భువనగిరి ,అక్టోబర్ 14 ప్రభాతవార్త*

తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని ఈ సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసిందని, ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, క్యూ ఆర్ కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారన్నారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు..

## పుట్టపాకలో నేతన్నలకు ఉచిత కంటి అద్దాల పంపిణి



*సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 14 ప్రభాతవార్త*

గ్రామంలో క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ సామల భాస్కర్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియన్స్ చైర్మన్ అశ్విన్ అగర్వాల్, కో చైర్మన్ పూనమ్ అగర్వాల్, గ్రామీణ ఇనిషియేటివ్ చైర్మన్ అర్జున్ కేడియా, కో చైర్మన్ నిఖిల్ బహేటిల సౌజన్యంతో మంగళవారంపద్మశాలి చేనేత కళాకారులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాట్రస్ట్ ఫౌండర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందుటకు పద్మశాలి చేనేత కళాకారులందరూ ఏకతాటిపై ఉండి, మన జీవన స్థితిగతులు మారడానికి ప్రతి చేనేత సమావేశాలకు హాజరుకావాలన్నారు. మన హక్కులు మన వాటాను సాధించుకోవాలని అన్నారు. ఇండియన్స్ వారికి పుట్టపాక గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంగ్ ఇండియన్స్ అధినేత ఈ యొక్క కార్యక్రమంలో పుట్టపాక పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు, రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు సామల విజయలక్ష్మి ్మ, మండల పద్మశాలి నాయకులు గజం వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పానుగంటి వెంకట్రావు, కోశాధికారి అయిటిపాముల శంకర్, సహాయ కార్యదర్శి రావిరాల మల్లేష్, కార్యవర్గ సభ్యులు గంజి శంకరయ్య, వాసం మహేష్, సామల యాదయ్య, తడక వెంకటేశ్వర్లు, గుండు చంద్రకళ, గజం నిర్మల, పానుగంటి పద్మ మరియు పద్మశాలి చేనేత కళాకారులు పాల్గొన్నారు.

## బంగారం వ్యాపారులకు అవగాహన సదస్సు

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



బంగారం వ్యాపారులు, స్వర్ణకారులు, బెంగాలి వర్కర్లకు గోదావరిఖని అశోక్ నగర్‌లోని ఎంఆర్‌కే బాంకెట్ హాల్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ బంగారం వ్యాపారులకు, స్వర్ణకారులకు జాగ్రత్తలపై సలహాలు, సూచనలు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ వృత్తి కొనసాగిస్తున్న వారి, వారి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బులియన్ అధ్యక్షులు గుగ్గిళ్ళ రవీంద్ర చారి, కోశాధికారి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడిపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు సునీల్ యాదవ్, రాకేష్, విలాస్ జాదవ్, హనుమాన్ జాదవ్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్, కోశాధికారి శ్రీధరాచారి, విజయగిరి సదానందం, గాలిపల్లి రమేష్, ఉపేంద్రచారి, తిప్పర్తి శివ తదితరులున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి 3 రోజుల జైలు శిక్ష

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:*



రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 25 మంది పట్టుబడ్డారు. వీరిని వ ం ం గ ళ వా ర ం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర్ రావు తెలిపారు. ఇందులో 24 మందికి మొత్తం రూ.48వేల జరిమానా విధించారని, ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్న వ్యక్తి రెండవ సారి పట్టుబడగా అతనికి 3 రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

## నూతన డిజిపిని కలిసిన కోలేటి

*గోదావరిఖని, ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నూతన డిజిపి శివధర్ రెడ్డిని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా డిజిపి నియమితులైన శివధర్ రెడ్డికి కోలేటి దామోదర్ శాలువా కప్పి, మొక్క అందజేసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి

*సుల్తానాబాద్, ప్రభాతవార్త*

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పరిధిలోని పూసాల అరెపల్లె కు చెందిన బావు కొమురయ్య(75) అనే వృద్ధుడు ఎస్ బి ఐ బ్యాంకు లో డబ్బులు తీసుకొని పూసాల లోని ఇంటికి బయలుదేరుతున్న క్రమంలో రాజీవ్ రహదారి దాటుతుండగా కరీంనగర్ నుండి మంచిర్యాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొని కొమురయ్య మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన రజక సంఘం

*మంథని ప్రభాతవార్త:*

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని రజక సేవా సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. మంథని రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 20 లక్షలను మంత్రి శ్రీధర్ బాబు

## ఎస్ ఐ సంధ్య ఆధ్వర్యంలో శ్రమదానం



*ఏన్కూరు,అక్టోబర్ 14, ప్రభాత వార్త*

:ఏన్కూరు ఎస్ ఐ సంధ్య ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏన్కూరులోని ప్రధాన జాతీయ రహదారిపై పడిన గుంతలను పోలీసు సిబ్బంది శ్రమదానం కార్యక్రమం చే పట్టీ గుంతలను పూడ్చారు.ఏన్కూరు నాగార్జున సాగర్ కెనాల్ వంతెన రహదారి పై పడ్డ గుంతలను..భగవాన్ నాయక్ తండా.. హిమాంనగర్ గ్రామాల మధ్య ఏర్పడిన గుంతల పూడ్చివేతకు స్థానిక పోలీసులు శ్రీకారం చుట్టడంతో రోడ్లపై వాహనాల్లో ప్ర యాణం చేస్తున్నా ప్రయాణికులు పోలీసులు చేస్తున్న శ్రమదానం చూసి హర్షం వ్య క్తం చేశారు.తమ విధులు నిర్వహించడమే కాకుండా పోలీసులు ఇలాంటి సామా జి క సేవాకార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు..ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ఉన్న గుంతలను పూడ్చివేయడంతో ప్రయాణ వాహనదారులకు సులభతరమైంది.ఎస్ఐ సంధ్య చేపట్టిన ఈ యొక్క సామాజిక సే వా కార్యక్రమానికి మండలంలోని ప్రజలను మంచి స్పందన వచ్చింది.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి,రాజేందర్,శంకర్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు



*కామేపల్లి, అక్టోబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలో హుండీని మంగళ వారం లెక్కించారు.పరిశీలకులు ఈ.వెంక టేశ్వర్లు పర్యవేక్షణలో కార్యనిర్వహణాధి కారి నల్లమోతు శేషయ్య సమక్షంలో హుం డీని లెక్కించారు.హుండీ ద్వారా ఆదాయ ము 33రోజులకు గాను రూ.27,874 రావ డం జరిగింది అన్నారు.అదేవిధంగా భక్తులు అమ్మవారి కి సమర్పించిన చీర లకు బహిరంగ వేలంపాట నిర్వహించగా జాస్తిపల్లి గ్రామానికి చెందిన కొరివి వెంక టేశ్వర్లు రూ.13000 కు పొందినట్లు తెలి పారు.ఈ కార్యక్రమంలో పూజారి బాచి మంచి పుల్లయ్య శర్మ,జూనియర్ అసిస్టెం ట్ వరప్రసాద్,సిబ్బంది,భక్తులు తోటకూ రి సత్యమయ్య, మల్లెంపాటి శ్రీనివాసరా వు,కొరివి మోహనరావు,కొరివి వెంకటేశ్వ ర్లు,ఎం.పుల్లయ ,కొత్తగట్టు.శ్రీకాంత్, సజ్జ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలి

*ముత్తారం, ప్రభాతవార్త:*

సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ చెల్లించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ముత్తారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ముత్తారం అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజన్‌లో సన్న వడ్లకు బోనస్ డబ్బులు ప్రభుత్వం ఇస్తుందా.. లేదా.. ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండిరచిన సన్న రకం వరి ధాన్యానికి మద్దతుతోపాటు క్వింటాల్‌కు బోనస్ 500 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచారని అన్నారు. మండలంలో సగం మంది రైతులకు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదని, ఈసారైనా రైతులకు చెల్లిస్తారా.. లేదా.. అని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. సన్న రకానికి మద్దతు ధరతోపాటు బోనస్ డబ్బులు వస్తాయనే ఆశతో కష్ట నష్టాలకు తట్టుకొని 90 శాతం రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని పండిస్తున్నారని, ప్రస్తుతం పంటలు చేతికి వచ్చే సమయం పడుతుండడంతో ప్రభుత్వం నుంచి అన్నదాతలకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రైతులు ఈసారి సన్న రకానికి బోనస్ డబ్బులు ఇస్తారా.. ఇవ్వరని సందిగ్ధం నెలకొందని వారు ఆరోపించారు. సన్న రకం ధాన్యాన్ని పండిరచిన వారికి మద్దతు ధరతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం గతంలో బోనస్ డబ్బులు రానివారికి, ఈ ఖరీఫ్ సీజన్లో సన్న రకం పండిరచే వారికి బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కాచారం వద్ద రోడ్డు ప్రమాదంలో బేగంపేట వాసి మృతి



*. యాదగిరిగుట్ట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ శివారులోని పౌల్ట్రీ ఫామ వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన నీల నర్సిములు (40) అక్కడికక్కడే మృతి చెందాడు. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజపేట నుండి ఆలేరు వైపు (టి ఎస్ 30జి 9895), ఆలేరు నుండి రాజపేట రోడ్డు వైపు వెళ్తున్న బైకు ( ఎ. పి. 29 యూ 6641) లు ఎదురు ఎదురుగా గుద్దుకున్నాయి. బైకుపై ఉన్నవారు రోడ్డుపై పడిపోగా, అదే సమయంలో అతివేగంగా వెనుక నుంచి వచ్చిన అశోక్ లేలాండ్ వాహనము నెంబర్ ఏపీ 36టి బి 3369 బైక్ మీద నుండి వెళ్లడంతో, టీస్ 30 జి 9805 బైక్ పై ప్రయాణిస్తున్న బేగంపేట గ్రామానికి చెందిన నీల నరసింహులు అక్కడికక్కడే మరణించినాడు, ఈ బైక్ పై వెళ్తున్న సడల నరసింహులు కి కుడికాలు విరిగింది, ఇంకో బైక్ పై వెళ్తున్న వ్యక్తులకు కూడా రక్త గాయాలు అయ్యాయి. ఈ విషయంలో మృతుడు భార్య నేల సిద్ధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## అనుమతులు తీసుకోవాలి

*నడిగూడెం, అక్టోబర్ 14, ప్రభాతవార్త*

:దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయానికి అధికారుల నుండి అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. అధికారులు అనుమతి ఇచ్చిన ప్రదేశాల్లోనే బాణాసంచా విక్రయాలు చేయాలన్నారు. అనుమతి లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాణాసంచా తయారీదారులు, సరఫరా చేసేవారు, విక్రయదారులపై గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు.

## రఘునాథపురం వాసులకు ఆర్టీసీ సదుపాయం కల్పించాలి

*యాదగిరిగుట్ట, అక్టోబర్ 14, ప్రభాతవార్త :*



గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ యాదగిరిగుట్ట డీఎం కు రాజాపేట మండలం రఘునాథపురం గ్రామ ప్రజలు మంగళవారం వినతి పత్రం అందజేశారు. గ్రామ0లో సుమారు 6వేల జనాభ కల్గిన పెద్ద గ్రామమని, చేనేత కుటీర పరిశ్రమ క్రింద పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ ఉందని, యాదగిరిగుట్టకు వెళ్ళడానికి, ఆలేరుకు పోవడానికి సరైన బస్సుల సౌకర్యం లేదన్నారు. యాదగిరిగుట్ట డిపో నుండి జనగాం ఒక షటల్ బస్సును ఏర్పాటు చేస్తే గ్రామముతో పాటు సైదాపురం, మసాయిపేట, గౌరయపల్లి, రఘునాథపురం,కంటం గూడెం,ధర్మారెడ్డి గూడెం, కచారం గ్రామల వారికి సౌకర్యం ఉంటుందన్నారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట నుండి చేర్యాలకు రెండు బస్సులు కొనసాగుతుండగా ఒక బస్సును రఘునాథపురం నుండి కొనసాగించాలని కోరారు. యాదగిరిగుట్ట నుండే సిద్దిపేట బస్సు ప్రస్తుతం కాచారం నుండి వెళ్తుండగా రఘునాథపురం నుండి నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజమాజీ సర్పంచ్ గడిపెల్లి శ్రవణ్ కుమార్, ఆడేపు సత్యనారాయణ, గంగ శ్రీనివాస్, బింగి పాండు, బిజ్జల ఈశ్వర్, వడ్లకొండ మధు, కటకం గణేష్ లున్నారు...